www.vishalabharati.com
epaper:vishalabharati.com

శుక్రవారం, హైదరాబాద్
13 అక్టోబర్ 2023
సంపుటి:1 సంచిక:353

# విశాల భారతి

తెలుగు దినపత్రిక



## మాట ఇస్తే తప్పను..

- ప్రతి ఒక్కరి కష్ట సుఖాల్లో అండగా ఉంటా..
- తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ రుణం తీర్చుకుంటా..
- ఎంపీ కోమటిరెడ్డి నాయకత్వంలో పార్టీని బలోపేతం చేస్తా..
- మాజీ ఎమ్మెల్యే , కాంగ్రెస్‌పార్టీ నేత వేముల వీరేశం

..మిగతా|2|లో



## డిసెంబర్ 9న ఇందిరమ్మ రాజ్యం ఖాయం

- కాంగ్రెస్‌కు సాయం చేస్తున్న వారిపై వేధింపులు
- కేసీఆర్ కుటుంబం పదవులు కాంగ్రెస్, సోనియా బిక్ష
- తెలంగాణను కేసీఆర్ తాగుబోతుల రాష్ట్రంగా మార్చారు
- అభ్యర్థుల ప్రకటన తన చేతుల్లో లేదు
- గాంధీభవన్ లో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి

హైదరాబాద్,విశాలభారతి: రాష్ట్రంలో అధికారంలోకి రాగానే 6 గ్యారంటీలు అమలు చేస్తామని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పునరుద్ఘాటించారు. కాంగ్రెస్ కార్యకర్తలు ఈ 45 రోజులు అకుంఠిత దీక్షతో పని చేస్తే అధికారం మనదే అన్నారు. డిసెంబర్ 9న తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం ఏర్పడుతుందని, ఆరు గ్యారంటీలపై కాంగ్రెస్ సంతకం ఖాయమన్నారు. తాండూరు నియోజకవర్గానికి చెందిన మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్ సునీత సంపత్, మాజీ డీసీసీ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి కుమారుడు మహిపాల్‌రెడ్డి సహా ఇతర నేతలు కాంగ్రెస్‌లో చేరారు. గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పార్టీ కండువా కప్పి.. నేతలను పార్టీలోకి ఆహ్వానించారు. తమ కార్యకర్తలను అక్రమ కేసులతో ఇబ్బంది పెడితే ఊరుకోబోమని ఈ సందర్భంగా రేవంత్ హెచ్చరించారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీకి సాయం చేస్తున్న 75 మంది అధికారుల లిస్టును కేటీఆర్ తయారు చేసి, కేంద్రమంత్రి పీయూష్ గోయల్‌కు ఇచ్చినట్లుగా తమ వద్ద సమాచారం ఉందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. కొంతమంది అధికారులను కేటీఆరే స్వయంగా బెదిరిస్తున్నారన్నారు.

తెలంగాణను కేసీఆర్ తాగుబోతుల రాష్ట్రంగా మార్చారని, కాంగ్రెస్ ఏం చేసిందంటూ బావాబామ్మర్దులు నోరు పారేసుకుంటున్నారని మండిపడ్డారు. కేటీఆర్ ఆయన కుటుంబం అనుభవిస్తున్న ఈ పదవులు కాంగ్రెస్ పెట్టిన బిక్ష అన్నారు. సోనియా గాంధీ దయతో వారికి మంత్రి పదవులు దక్కాయన్నారు. కేసీఆర్ గత తొమ్మిదేండ్లుగా తెలంగాణ ప్రజలను, సోనియాను మోసం చేశారన్నారు. మజ్లిస్ నేత అసదుద్దీన్ కూడా మోదీ, కిషన్ రెడ్డి, రాజాసింగ్‌ల వలె మాట్లాడుతున్నారని విమర్శించారు. తనను భాగ్యలక్ష్మి ఆలయం వద్దకు వచ్చి ప్రమాణం చేయమంటున్నారని, తాను అందుకు సిద్ధమని, మీరు సిద్ధమేనా? అని సవాల్ విసిరారు.

కాంగ్రెస్ నేతలను ఇబ్బందులకు గురి చేస్తోన్న తెలంగాణ డీజీపీని తొలగించాలని రేవంత్ డిమాండ్ చేశారు. సైబరాబాద్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉన్నవారిపై నిఘా

..మిగతా|2|లో



## ప్రజలు కుటుంబ పార్టీల పాలన కోరుకోవడం లేదు

రాష్ట్రంలో రాజకీయ పరిస్థితులు వేగంగా మారుతున్నాయని.. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. నాంపల్లిలోని బీజేపీ కార్యాలయంలో కాషాయపార్టీలోకి చేరిన వీరశైవ లింగాయత్ రాష్ట్ర అధ్యక్షుడు వన్నె ఈశ్వరప్పకు.. కిషన్‌రెడ్డి, లక్ష్మణ్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. తెలంగాణలో అన్ని వర్గాల ప్రజలు కేసీఆర్ ప్రభుత్వం పోవాలని కంకణం కట్టుకున్నారని దుయ్యబట్టారు. తెలంగాణ మా ఆస్తి.. మా కుటుంబానికే హక్కు ఉన్నట్లు కేసీఆర్ కుటుంబం వ్యవహరిస్తోందని కిషన్‌రెడ్డి విమర్శించారు. కేసీఆర్ను ఓడించడమే లక్ష్యంగా ప్రజలు.. ఎన్నికల కోసం ఎదురు చూస్తున్నారని స్పష్టం చేశారు. కాంగ్రెస్ కూడా కుటుంబ పార్టీయేనని.. రాష్ట్రంలో ప్రజలు కుటుంబ పార్టీల పాలన కోరుకోవడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలను అమ్ముకునే పార్టీ అని.. 2014, 18లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బీఆర్ఎస్కు అమ్ముడుపోయారని విమర్శించారు.

- ప్రజలు కేసీఆర్ ప్రభుత్వం పోవాలని కంకణం కట్టుకున్నారు
- కాంగ్రెస్‌కు ఓటేస్తే బీఆర్ఎస్‌కు వేసినట్లే
- కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బీఆర్ఎస్కు అమ్ముడుపోయారు
- రాష్ట్రంలో రాజకీయ పరిస్థితులు వేగంగా మారుతున్నాయి
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

హైదరాబాద్,విశాలభారతి: కాంగ్రెస్కు ఓటేస్తే బీఆర్ఎస్కు ఓటేసినట్లేనని కిషన్‌రెడ్డి ధ్వజమెత్తారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండింటికి వేస్తే మజ్లిస్కి వేసినట్లే అవుతుందన్నారు. బీఆర్ఎస్ మరోసారి అధికారంలోకి వస్తే ప్రజల చేతిలో చిప్ప మాత్రమే మిగులుతుందని ఎద్దేవా చేశారు. పేద ప్రజలకు మద్యం తాగిస్తూ ప్రాణాలు బలి తీసుకుంటున్నారని.. బెల్ట్ షాపుల పేరుతో బీఆర్ఎస్ సర్కారు.. ప్రజల రక్తం తాగుతోందని విమర్శించారు. డబుల్ ఇంజన్ సర్కార్ వస్తేనే తెలంగాణ అభివృద్ధి చెందుతుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో రాజకీయ పరిస్థితులు వేగంగా మారుతున్నాయి. కేసీఆర్ను ఓడించడమే లక్ష్యంగా ప్రజలు.. ఎన్నికల కోసం ఎదురు చూస్తున్నారు. కాంగ్రెస్ కూడా కుటుంబ పార్టీయే.. రాష్ట్రంలో ప్రజలు కుటుంబ పార్టీల పాలన కోరుకోవడంలేదు అని కిషన్‌రెడ్డి అన్నారు.

బీఆర్ఎస్ అడ్డా మీద కూలీలను తీసుకొచ్చి పార్టీ కండువాలు కప్పుతుందోని.. బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ విమర్శించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటేనని ప్రజలు నమ్ముతున్నారని తెలిపారు. తమ పార్టీ అభ్యర్థుల జాబితా దిల్లీకి వెళ్లిందని, కాంగ్రెస్ అభ్యర్థుల జాబితా ప్రగతిభవన్కు వెళ్లిందని ఎద్దేవా చేశారు. మందికి పుట్టిన వాళ్లు.. నా వాళ్లు అనుకునే నీచమైన బుద్ధి కేసీఆర్దని దుయ్యబట్టారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ కలిసి అధికారంలోకి రావాలని ప్లాన్ చేస్తున్నాయని పేర్కొన్నారు.

బీజేపీ రాజకీయంగా బీసీలకు పెద్ద పీట వేసిందని బీజేపీ రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ అన్నారు. బీసీల అభ్యున్నతి కోసం ప్రధాని మోదీ కృషి చేస్తున్నారని తెలిపారు. రాహుల్ గాంధీ, రేవంత్రెడ్డిలకు బీసీల ఓట్లు అడిగే నైతక హక్కు లేదన్నారు. ఈశ్వరప్ప రాష్ట్రవ్యాప్తంగా అనేక కార్యక్రమాలు

..మిగతా|2|లో

## బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండూ ఒక్కటే

- వచ్చే ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేస్తా
- కాంగ్రెస్ లో తన అభ్యర్థులను గెలిపించుకునేందుకు కేసీఆర్ కుట్ర
- కేసీఆర్, రేవంత్ రెడ్డి మధ్య లోపాయికారీ ఒప్పందం
- ప్రజాశాంతి పార్టీ అధ్యక్షులు కేఏ పాల్

..మిగతా|2|లో



## బీఆర్ఎస్ జెండా మోయనోళ్లకు డబుల్ ఇండ్లు ఇవ్వం

ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం వివాదాస్పద వ్యాఖ్యలు

..మిగతా|2|లో





## కేసీఆర్ మళ్లీ సీఎం కావద్దనే..

- ఓట్లు చీలొద్దనే నాలుగు నెలలు ఎదురుచూశాము
- కాంగ్రెస్‌తో చర్చలు జరిపినా స్పష్టత రాలే
- 119 నియోజకవర్గాల్లో వైఎస్సార్ టీపీ పోటీ
- వైఎస్సార్ తెలంగాణ పార్టీ చీఫ్ షర్మిల

హైదరాబాద్,విశాలభారతి: ఓట్లు చీలిస్తే కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతాడనే ఉద్దేశ్యంతోనే తాము కాంగ్రెస్‌తో చర్చలు జరిపామని వైఎస్సార్ తెలంగాణ పార్టీ చీఫ్ షర్మిల తెలిపారు. నాలుగు నెలలు ఎదురుచూశామని కానీ, వారి నుంచి ఎలాంటి స్పష్టత రాకపోవడంతో సొంతంగానే బరిలోకి దిగాలని నిర్ణయం తీసుకున్నామని ప్రకటించారు. లోటస్ పాండ్‌లో గురువారం పార్టీ రాష్ట్రస్థాయి కార్యవర్గ సమావేశం షర్మిల అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆమె

..మిగతా|2|లో

## ఇక్కడా నేనే.. అక్కడా నేనే

### సీఎం కేసీఆర్ పై పోటీ చేస్తున్నా

- బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ కీలక ప్రకటన
- హుజూర్‌నగర్‌లో బీజేపీ ముఖ్య కార్యకర్తలతో ఈటల
- కేసీఆర్ పై గజ్వేల్ బరిలో దిగుతున్నానని వెల్లడి
- హుజూర్ నగర్ లోనూ పోటీ చేస్తానని వివరణ

హైదరాబాద్,విశాలభారతి: బీజేపీ ఎమ్మెల్యే, తెలంగాణ బీజేపీ చేరికల కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్ కీలక ప్రకటన చేశారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో తాను సీఎం కేసీఆర్ పై పోటీ చేస్తున్నట్టు వెల్లడించారు. తన ప్రస్తుత నియోజకవర్గం హుజూరాబాద్ తో పాటు, కేసీఆర్ పోటీ చేసే గజ్వేల్ లోనూ బరిలో దిగుతానని ప్రకటించారు. హుజూరాబాద్ లో బీజేపీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఈటల ఈ వ్యాఖ్యలు చేశారు. హుజూరాబాద్ లో కార్యకర్తలే అన్నీ నడిపించాలని పిలుపునిచ్చారు. సీఎం కేసీఆర్ లాగా తాను కూడా రెండు నియోజకవర్గాల్లో పోటీ చేస్తానని, రెండింట్లోనూ విజయం తనదేనని ధీమా వ్యక్తం చేశారు. అయితే, ఈటల ప్రకటనపై బీజేపీ అధినాయకత్వం ఎలా స్పందిస్తుందన్నది ఆసక్తికరంగా మారింది. తెలంగాణలో నవంబరు 30న అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి.



# బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండూ ఒక్కటే

**హైదరాబాద్,విశాలభారతి:** తెలంగాణలో బీఆర్ఎస్ కుటుంబ, కుల, అక్రమ, అవినీతి పాలన కొనసాగుతోందని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షులు కేఏ పాల్ విమర్శించారు. కేసీఆర్ కుటుంబ పాలనను తిప్పికొట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రెండూ ఒకటేనని.. కాంగ్రెస్లో తన అభ్యర్థులను గెలిపించుకునేందుకు కేసీఆర్ కుట్ర చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఇందుకోసం కొందరు అభ్యర్థులను.. తన పార్టీ నుంచి రాజీనామా చేయించి కాంగ్రెస్లో చేర్పించారని దుయ్యబట్టారు. కేసీఆర్, రేవంత్రెడ్డి.. ఒకరినొకరు బహిరంగంగా దూషించుకున్న ఇద్దరి మధ్య లోపాయికారీ ఒప్పందం ఉందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీ.. టీజేఎస్, వైఎస్ఆర్టీపీలను తన స్వార్థం ఉపయోగించుకుందని విమర్శించారు. కేసీఆర్కి గుడ్ బై చెప్పాలంటే.. ముందు కాంగ్రెస్కి గుడ్ బై చెప్పాలని ఆయన పేర్కొన్నారు. తెలంగాణలో ఎక్కువ శాతం బీసీలు ఉన్నా.. ముఖ్యమంత్రిగా మాత్రం బీసీ అభ్యర్థిని చెయ్యరని మండిపడ్డారు. రాష్ట్రంలో 60 శాతం ఉన్న బీసీలకు.. ప్రజాశాంతి పార్టీలో 60 శాతం సీట్లు ఇవ్వడానికి తాను సిద్ధంగా ఉన్నట్లు స్పష్టం చేశారు. ప్రజల సమస్యలు, కేసీఆర్ కుట్రలపై ఇప్పటి వరకూ 7 కేసులు కోర్టులో వేశానని.. దీంతో కేటీఆర్ తనపై దాడి చేయించారని తెలిపారు. రాష్ట్రంలో కులసంఘాలు ఎవరూ టికెట్లను అడగవద్దని సూచించారు. వారి కోసం ప్రజాశాంతి పార్టీ తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయని తెలిపారు. తెలంగాణలో ప్రజాశాంతి పార్టీ తరఫున పోటీ చేయాలనుకున్న వారు.. వారం రోజుల్లో 10వేల రూపాయలు ఫండ్తో పాటు వివరాలు పంపాలని తెలిపారు. తెలంగాణలో ఒంటరిగానే పోటీ చేస్తున్నామన్న ఆయన.. వారం రోజుల్లో అభ్యర్థుల జాబితా విడుదల చేస్తామని స్పష్టం చేశారు.

"నేడు తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ కుటుంబ అవినీతి పాలన కొనసాగుతోంది. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రెండు ఒక్కటే. కాంగ్రెస్లో తన అభ్యర్థులను గెలిపించుకునేందుకు..కేసీఆర్ కుట్ర పన్నుతున్నారు. ఇందుకోసం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను.. కాంగ్రెస్లోకి చేర్పించారు. తెలంగాణలో రాబోయే ఎన్నికల్లో ప్రజాశాంతి పార్టీ ఒంటరిగానే పోటీ చేస్తుంది. రాష్ట్ర జనాభాలో 60శాతంగా ఉన్న బీసీలకు.. ప్రజాశాంతి పార్టీలో 60శాతం సీట్లు కేటాయిస్తాము". కేఏ పాల్, ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు

# బీఆర్ఎస్ జెండా మోయనోళ్లకు డబుల్ ఇండ్లు ఇవ్వం

**హైదరాబాద్,విశాలభారతి:** బీఆర్ఎస్ పార్టీ జెండా మోయని వారికి 'డబుల్' ఇళ్లు ఇవ్వమని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. గురువారం నాడు ఫిలింనగర్ బస్తీ క్యాడర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో దానం నాగేందర్ పాల్గొన్నారు. ఈసందర్భంగా దానం నాగేందర్ మాట్లాడుతూ..''బీఆర్ఎస్ పార్టీ జెండా మోసిన వారికే డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇస్తాం. కాళ్లు పైకి తల కిందికి పెట్టిన బీఆర్ఎస్ జెండా మోయని వారికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వం. పార్టీలో ఎప్పుడు మొహం కనిపించని వారికి ఇళ్లు కట్టించినా నేనే దగ్గరుండి కూలకొట్టిస్తా. పార్టీ నేతలు కూడా అలాంటి వారికి ఇళ్లు ఇవ్వాలని కోరవద్దు. మా పార్టీ కోసం పనిచేసే వారికే మేము సహాయం చేస్తాం'' అని దానం నాగేందర్ పేర్కొన్నారు.

# డిసెంబర్ 9న ఇందిరమ్మ రాజ్యం ఖాయం

**మొదటిపేజీ తరువాయి**

పెట్టారన్నారు. మా కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులు పెడితే ఊరుకునేది లేదన్నారు. బీఆర్ఎస్ పార్టీని, తెలంగాణ పోలీసులను హెచ్చరిస్తున్నానని, కాంగ్రెస్కు సాయం చేసేవారిని బెదిరిస్తే ఊరుకునేది లేదన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ పై విరుచుకుపడ్డారు. బిడ్డా కేటీఆర్... గుర్తు పెట్టుకో.. నీ అధికారం ఇంకా 45 రోజులే. ఆ తర్వాత కాంగ్రెస్ అధికారంలోకి వస్తుంది, మేం వచ్చిన వెంటనే ఇప్పుడు చేసిన దానికి మిత్తితో చెల్లిస్తామని హెచ్చరించారు. అధికారులు అధికారుల్లా వ్యవహరించాలని, బీఆర్ఎస్ కార్యకర్తల్లా వేధించవద్దన్నారు. కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీ రేపు ఢిల్లీలో సమావేశం కానుందని రేవంత్ చెప్పారు. అందరినీ అందుబాటులో ఉండాలని చెప్పారని, కాబట్టి ఢిల్లీ వెళ్తున్నట్లు తెలిపారు. అభ్యర్థుల ప్రకటన ఎప్పుడు అనేది తన చేతుల్లో లేదన్నారు. ఎన్నికల కమిటీ అందరి అభిప్రాయాలను తీసుకుందని, నివేదికలు, సర్వేల పరిశీలన అనంతరం అభ్యర్థులను ఎంపిక చేస్తామన్నారు.

# కేసీఆర్ మళ్లీ సీఎం కావద్దనే..

**మొదటిపేజీ తరువాయి**

మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ టీపీ 119 నియోజకవర్గాల్లో పోటీ చేస్తుందని వెల్లడించారు. 119 నియోజక వర్గాల్లో గట్టి పోటీ ఇస్తామని ఆమె ధీమా వ్యక్తం చేశారు. నాయకులు, కార్యకర్తలు బీ ఫాంల కోసం కోసం ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. షర్మిల పాలేరు నుంచి పోటీ చేయనున్నట్లు ప్రకటించారు. మరో చోటు నుంచి కూడా పోటీ చేయాలని డిమాండ్ ఉందని ఆమె వెల్లడించారు. తనతో పాటు తన భర్త బ్రదర్ అనిల్, తల్లి విజయమ్మను కూడా బరిలోకి దింపాలని డిమాండ్లు వస్తున్నాయని తెలిపారు. అవసరమైతే, అనిల్తో పాటు విజయమ్మ సైతం పోటీ చేస్తారని షర్మిల తెలిపారు. కాంగ్రెస్తో కలిసి వెళ్తే ప్రజా వ్యతిరేక ఓటు చీలదని తాము భావించామని, ప్రజా వ్యతిరేక ఓటు చీల్చిన అపఖ్యాతి వస్తుంది అనుకున్నామని ఆమె పేర్కొన్నారు. అందుకే కాంగ్రెస్లో విలీనం చేయాలనుకున్నట్లు తెలిపారు. కాగా, వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో మళ్ళీ వైఎస్సార్ సంక్షేమ పాలనను తీసుకు వస్తానని షర్మిల వెల్లడించారు.



# కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ లీడర్లు

**దేవరుప్పల, విశాల భారతి:** దేవరుప్పుల మండలం,నల్లకుంట తండాకు చెందిన పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బానోత్ శ్రీనివాస్, సీనియర్ నాయకుడు,ఉప సర్పంచ్ బానోత్ బిక్షపతి ఆధ్వర్యంలో తొర్రూరు పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 'పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డి' సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ కుటుంబ పాలనకు చరమగీతం పాడాలని,కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త ఒక సైనికుడిలా పని చేయాలని ఝాన్సిరెడ్డి పిలుపునిచ్చారు.పార్టీలో చేరిన వారు బానోత్ నరసింహ,రాయుడు,రవి, జాటోత్ సోమ్లా,బిక్షపతి,సుమన్,నునావత్ రాజు,సాయి ,నితిన్, వాంకుడోత్ సంతోష్, అజ్మీరా అనిల్, తదితరులున్నారు.

# మాట ఇస్తే తప్పను..

- ప్రతి ఒక్కరి కష్ట సుఖాల్లో అండగా ఉంటా..
- తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ రుణం తీర్చుకుంటా..
- ఎంపీ కోమటిరెడ్డి నాయకత్వంలో పార్టీని బలోపేతం చేస్తా..
- మాజీ ఎమ్మెల్యే , కాంగ్రెస్పార్టీ నేత వేముల వీరేశం

**రామన్నపేట, విశాల భారతి:** కాంగ్రెస్పార్టీ కుటుంబ సభ్యులందరి కష్ట సుఖాల్లో అండగా ఉంటానని, మాట ఇస్తే తప్పే వ్యక్తిని కానని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్పార్టీ నేత వేముల వీరేశం అన్నారు. కాంగ్రెస్పార్టీలో చేరిన తర్వాత గురువారం మొదటి సారి ఆయన రామన్న పేట మండలానికి వచ్చారు.

**నిదాన్పల్లి గుట్టపై పూజలు**

ముందుగా వీరేశం మండలంలోని నిదానపల్లి గుట్టపై వెలిసిన స్వయంభు భ్రమరాంబ మల్లికార్జున స్వామి (చిన్న శ్రీశైలం )ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ కు అండగా నిలిచి గెలిపించుకోవాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు కొండ శేఖర్ గౌడ్, మాజీ సర్పంచ్ కొండ బుచ్చిబాబు గౌడ్, నాయకులు పాల్గొన్నారు.

**బోగారంలో భారీగా కాంగ్రెస్లో చేరికలు**

అనంతరం వీరేశం బోగారం గ్రామానికి వెళ్లారు. ఈ సందర్భంగా వీరేశం సమక్షంలో దాదాపు 200 మంది బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్లో చేరారు. వారికి వీరేశం 'హస్తం' కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో మాజీ ఉపసర్పంచ్, ఎండీ ఇమామ్, మాజీ వార్డు మెంబర్లు బొడ్డుపల్లి లింగయ్య, మారం కృష్ణారెడ్డి, కొండం శ్రీనివాస్ రెడ్డి, నాయకులు గుంతకండ్ల రాజేందర్రెడ్డి, గుంజే మల్లేష్ , ఊరేల కృష్ణారెడ్డి, పాపని కేశవులు, కడారి గణేష్, చిరగోని సోమయ్య, గండూరి వెంకటేష్ తదితరులు పార్టీలో చేరారు.

**పార్టీ బలోపేతానికి కృషి**

రామన్న పేట మండల కేంద్రంలోని జేపీ గార్డెన్ లో కాంగ్రెస్ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమనికి హాజరైన వేముల



వీరేశం మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ప్రతి ఒక్కరికీ 24 గంటలు అందుబాటులో ఉంటానని మాట ఇచ్చారు. ఎంపీ కోమటిరెడ్డి వెంకట్రెడ్డి నాయకత్వంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. రాష్ట్ర ప్రజలందరూ కాంగ్రెస్అధికారంలోకి రావాలని కోరుకుంటున్నారన్నారు. పిల్లాయిపల్లి, ధర్మారెడ్డి కాలువ ఐదేండ్లయినా పూర్తి కాలేదన్నారు. అభివృద్ధి కోసమంటూ పార్టీ మారిన వ్యక్తి తన సొంత అభివృద్ధి చేసుకున్నాడు.. తప్పా.. నియోజకవర్గంలో చేసిందేమీ లేదన్నారు. రాబోయే ఎన్నికల్లో సోనియా గాంధీ 6 గ్యారంటీ స్కీమ్ లను ఇంటింటికీ తీసుకెళ్దామని పిలుపునిచ్చారు. 'నేను రాజకీయాల్లోకి వచ్చింది సేవ చేయడానికేనని, నకిరేకల్ గడ్డ మీద కాంగ్రెస్ జెండాను ఎగరవేయడమే తన లక్ష్యమన్నారు. ఈ సమావేశంలో టీపీసీసీ అధికార ప్రతినిధి మేడి రవిచంద్ర, నాయకులు తాటిపాముల శేఖర్ గౌడ్, పున్న రమేష్, జినుకల ప్రభాకర్, గాదె శోభా రాణి, గోదాసు పృథ్వీరాజ్, మిర్యాల మల్లేష్, ఎండీ జమీరుద్దీన్, గర్దాసు సురేష్, పి మల్లారెడ్డి, గంగుల వెంకట రాజా రెడ్డి, మాజీ ఎంపీటీసీ సాల్వేరు లింగం ఆకవరపు మధుబాబు, అయ్యాడపు నర్సిరెడ్డి, పూస బాల నరసింహ, పున్న నరసింహ, దేవిరెడ్డి సావిత్రమ్మ, సింగన బోయిన జంగయ్య, అప్పం రామేశ్వరం, జాన్ రెడ్డి, సంగిశెట్టి సుదర్శన్, గంప చంద్రారెడ్డి, సిరిగిరెడ్డి నర్సిరెడ్డి, గోపగాని సహా దేవ్ పాల్గొన్నారు.

# ప్రజలు కుటుంబ పార్టీల పాలన కోరుకోవడం లేదు

**మొదటిపేజీ తరువాయి**

నిర్వహించారని.. అయన బీజేపీలో చేరడం శుభపరిణామమని పేర్కొన్నారు. రాష్ట్రంలో 54 శాతం ఉన్న బీసీలకు కేవలం మూడు మంత్రి పదవులే ఇచ్చిన కేసీఆర్కు కేటీఆర్కు బీసీల ఓట్లు అడిగే హక్కులేదన్నారు. గెలుపే లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్.. ఎన్నికల్లో డబ్బు పంచి గెలిచేందుకు చూస్తున్నారని.. బీజేపీ రాష్ట్ర ఎన్నికల నిర్వహణ కమిటీ అధ్యక్షుడు ఈటల రాజేందర్ తప్పుబట్టారు.

# బీఆర్ఎస్ దూకుడు

- 54 నియోజకవర్గాలకు ఇన్ చార్జ్ ల నియామకం

**విశాలభారతి,హైదరాబాద్:** తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు వచ్చే నెలాఖరులో జరగనున్నందున బీఆర్ఎస్ పార్టీ అధిష్ఠానం ప్రచారం విషయంలో కీలక అడుగులు వేస్తోంది. ఇందుకోసం అసెంబ్లీ నియోజకవర్గాలకు ఇంఛార్జిలను నియమించింది. ప్రస్తుతానికి 54 నియోజకవర్గాలకు బాధ్యులను నియమించారు. కొత్తగా నియమితులు అయిన వీరందరితో మంత్రులు కేటీఆర్, హరీశ్రావు వర్చువల్గా సమావేశం నిర్వహించారు. బీఆర్ఎస్ విజయానికి అనుసరించాల్సిన కార్యాచరణ, వ్యూహాలపై కేటీఆర్, హరీశ్రావు దిశానిర్దేశం చేశారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్లో కేటీఆర్ మాట్లాడుతూ.. అన్ని నియోజకవర్గాల్లో బీఆర్ఎస్కు సానుకూల వాతావరణం ఉందని అన్నారు. కేసీఆర్ నాయకత్వానికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని.. పదేళ్ల అభివృద్ధిని ప్రతి గడపకు తీసుకెళ్లి ప్రజల్ని ఓట్లు అడగాలని సూచించారు. విపక్షాలకు ఎన్నికలు కేవలం హామీలు ఇచ్చే వేదికలు మాత్రమే అని అన్నారు. సంక్షేమం, అభివృద్ధి ఫలాలు అందుకున్న ప్రతి ఒక్కరి ఇంటికి వెళ్లాలని, వారితో మమేకం కావాలని ఆదేశించారు.

పార్టీ శ్రేణులను సమన్వయం చేసుకొని ప్రచారం నిర్వహించాలని హరీశ్రావు అన్నారు. పకడ్బందీ ప్రణాళికతో ఎన్నికల ప్రచారం నిర్వహించి, బీఆర్ఎస్ గెలుపునకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. గతం కంటే అత్యధిక స్థానాలను గెలిచేందుకు కృషి చేయాలన్నారు.


**54 అసెంబ్లీ స్థానాలకు బీఆర్ఎస్ పార్టీ ఇంఛార్జిలు వీళ్లే..**

బోధన్ – ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత
నిజామాబాద్ అర్బన్ - ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత
గజ్వేల్ - మంత్రి హరీశ్ రావు, ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, చైర్మన్ ప్రతాప్ రెడ్డి
మల్కాజ్గిరి - ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు
ముధోల్ - మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీశ్ కుమార్
ఉప్పల్ - చైర్మన్ రావుల శ్రీధర్ రెడ్డి
ఇబ్రహీంపట్నం - మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణా రెడ్డి
బెల్లంపల్లి - ఎంపీ వెంకటేశ్ నేత
జగిత్యాల - ఎమ్మెల్సీ రమణ, మాజీ మంత్రి రాజేశం గౌడ్
రామగుండం - మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్
మంథని - ఈద శంకర్ రెడ్డి
పెద్దపల్లి - చైర్మన్ రవీందర్ సింగ్
మంచిర్యాల - ఎమ్మెల్సీ భానుప్రసాద్
చొప్పదండి - మంత్రి గంగుల కమలాకర్
నర్సాపూర్ - ఎమ్మెల్సీ వెంకటరాం రెడ్డి
జహీరాబాద్ - మాజీ ఎమ్మెల్సీ దేవీ ప్రసాద్
సంగారెడ్డి - చైర్మన్ వీ భూపాల్ రెడ్డి, చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్
దుబ్బాక - చైర్మన్ బాలమల్లు
వేములవాడ - మాజీ ఎంపీ వినోద్ కుమార్
మానకొండూరు - సుడా చైర్మన్ జీవీ రామకృష్ణ
మెదక్ - కే తిరుపతి రెడ్డి
ఆందోల్ - మాజీ ఎమ్మెల్సీ ఫరూఖ్ హుస్సేన్
ఖానాపూర్ - ఎమ్మెల్సీ దండె విఠల్
ఎల్లారెడ్డి - మాజీ ఎమ్మెల్సీ వీ గంగాధర్ గౌడ్
కామారెడ్డి - ఎమ్మెల్యే గంప గోవర్ధన్, ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి, మంత్రి కేటీఆర్
బోథ్ - మాజీ ఎంపీ నగేశ్
వైరా - ఎంపీ నామా నాగేశ్వర్ రావు
సత్తుపల్లి - ఎంపీ పార్థసారథి రెడ్డి
చేవెళ్ల - ఎంపీ రంజిత్ రెడ్డి
వికారాబాద్ - ఎంపీ రంజిత్ రెడ్డి
ముషీరాబాద్ - ఎమ్మెల్సీ ఎంఎస్ ప్రభాకర్
అంబర్పేట్ - కట్టెల శ్రీనివాస్ యాదవ్, అడ్వకేట్ మోహన్ రావు
సికింద్రాబాద్ కంటోన్మెంట్ - మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్
మక్తల్ - చైర్మన్ ఆంజనేయులు గౌడ్
గద్వాల్ - మాజీ చైర్మన్ రాకేశ్ చిరుమళ్ల
కల్వకుర్తి - చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి
నాగార్జున సాగర్ - ఎమ్మెల్సీ కోటి రెడ్డి, రామచంద్ర నాయక్
హుజూర్ నగర్ - విజయసింహా రెడ్డి
కోదాడ - ఎమ్మెల్సీ టీ రవీందర్ రావు
నల్లగొండ - జడ్పీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి
నకిరేకల్ - ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్
అచ్చంపేట - చైర్మన్ ఇంతియాజ్ ఇషాక్
కొల్లాపూర్ - ఎంపీ రాములు
అలంపూర్ - ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామ్ రెడ్డి
భూపాలపల్లి - ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య
ములుగు - ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి
ఇల్లందు - ఎంపీ వద్దిరాజు రవిచంద్ర
వరంగల్ ఈస్ట్ - మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్
భద్రాచలం - ఎమ్మెల్సీ తాత మధు
మహబూబాబాద్ - మంత్రి సత్యవతి రాథోడ్
నర్సంపేట - చైర్మన్ వీ ప్రకాశ్

# అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి ఒక్క అవకాశం ఇవ్వండి

- తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి చూపిస్తాం
- కరీంనగర్ ఎంపీ బండి సంజయ్

**హైదరాబాద్,విశాలభారతి:** బీజేపీకి అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్క అవకాశం ఇస్తే తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి చూపిస్తామని కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ అన్నారు. గురువారం నాడు బీజేపీ పార్టీ ప్రధాన కార్యాలయంలో ఆరేపల్లి మోహన్ కమలం పార్టీలో చేరారు. ఆరేపల్లి మోహన్కు పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈసందర్భంగా బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ..''నరేంద్ర మోదీ నాయకత్వం నచ్చి ఆరేపల్లి మోహన్ బీజేపీలో చేరడం చాలా సంతోషం. బీజేపీలో నిజమైన నాయకులు చేరుతున్నారు. బీఆర్ఎస్ పార్టీ అడ్డమీద కూలీలను తీసుకువచ్చి కండువాలు కప్పుతుంది. మా అభ్యర్థుల జాబితా ఢిల్లీకి.. కాంగ్రెస్ అభ్యర్థుల జాబితా ప్రగతి భవన్కు వెళ్లింది. కాంగ్రెస్ బీఆర్ఎస్ పార్టీలు ఒక్కటేనని ప్రజలు



నమ్ముతున్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ పార్టీలు కలిసి అధికారంలోకి రావాలని ప్లాన్ చేస్తున్నాయి. బీఆర్ఎస్లో మంత్రి హరీష్ రావు బకరా.. కాంగ్రెస్లో రేవంత్రెడ్డి బకరా. బీజేపీ తప్ప రేవంత్రెడ్డి అన్ని పార్టీలు తిరిగారు. ముఖ్యమంత్రి పదవి కోసం ప్రగతి భవన్లో కొట్లాటలు జరుగుతున్నాయి. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు ప్రజలు ఓట్లేసే పరిస్థితి లేదు'' అని బండి సంజయ్ పేర్కొన్నారు.

# కేసీఆర్ వల్లే ప్రతి ఇంటికి నీళ్ల కనెక్షన్

- ఇండియన్ ఇండెక్స్ నివేదికలో తొలి స్థానంలో తెలంగాణ
- మిషన్ భగీరథ చూసి కేంద్రం హర్ ఘర్ జల్ కార్యక్రమం
- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ ట్వీట్



**హైదరాబాద్,విశాలభారతి:** దేశంలోనే తెలంగాణ మొదటి సారి ప్రతి ఇంటికి మిషన్ భగీరథలో భాగంగా వాటర్ కనెక్షన్ ఇచ్చిందని పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ అన్నారు. ఎక్స్(ట్విటర్) లో ద ఇండియన్ ఇండెక్స్ చేసిన ట్వీట్పై ఆయన స్పందిచారు. దేశంలో ప్రతి ఇంటికి వాటర్ కనెక్షన్ ఇచ్చిన రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాల జాబితా ట్వీట్ చేసిన ఇండియన్ ఇండెక్స్.. తొలి స్థానంలో తెలంగాణ ఉన్నట్లు పేర్కొంది. దీనిపై స్పందిచిన రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ స్పందించారు. విజన్ ఉన్న కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉండటం వల్లనే ఇది సాధ్యమైందని అన్నారు. తెలంగాణలో మిషన్ భగీరథ విజయవంతం అవ్వడం చూసి... కేంద్రం హర్ ఘర్ జల్ అనే కార్యక్రమాన్ని తెచ్చిందని తెలిపారు. ఈరోజు తెలంగాణ ఏది చేస్తే.. దేశం అది అనుసరిస్తుందని ట్విటర్ వేదికగా ట్వీట్ చేశారు.

దేశంలోనే మొదటిసారి ప్రతి ఇంటికి మిషన్ భగీరథ పథకంలో భాగంగా తెలంగాణ వాటర్ కనెక్షన్ ఇచ్చింది. విజన్ ఉన్న కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం వల్లే సాధ్యమైంది. తెలంగాణను చూసే కొన్ని ఏళ్ల క్రితం కేంద్ర ప్రభుత్వం హర్ ఘర్ జల్ అనే కార్యక్రమాన్ని తీసుకువచ్చింది. ఈరోజు తెలంగాణ ఏది చేస్తే.. దేశం అది అనుసరిస్తోంది అని కేటీఆర్ ట్వీట్ చేశారు. అంతకు ముందు ద ఇండియన్ ఇండెక్స్ తన ట్విటర్లో దేశంలో ప్రతి ఇంటికి వాటర్ కనెక్షన్ ఇచ్చిన రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలు జాబితాను అందులో పేర్కొంది. ఆ జాబితాలో తెలంగాణ ప్రథమ స్థానంలో ఉండగా.. గుజరాత్, గోవా రెండు, మూడు స్థానాల్లో ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి ఇంటికి మంచి నీటి పథకం హర్ ఘర్ జల్లో భాగంగా ఈ లెక్కలను ద ఇండియన్ ఇండెక్స్ ప్రవేశపెట్టింది.

రాష్ట్రంలో ప్రతి ఇంటికి నల్లాల ద్వారా నాణ్యమైన తాగు నీటి సౌకర్యాన్ని అందించాలనే ఉద్దేశ్యంతో తీసుకువచ్చిందే మిషన్ భగీరథ పథకం. ఈ పథకాన్ని 2016 ఆగస్టు 6వ తేదీన గజ్వేల్ నియోజకవర్గంలోని కోమటిబండ గ్రామంలో ప్రధాని మోదీ, సీఎం కేసీఆర్ కలిసి ప్రారంభించారు. ఇలా నల్లాల ద్వారా ఇంటింటికీ తాగు నీరు ఇవ్వడం వల్ల ఫ్లోరైడ్ బాధిత గ్రామాలు అనేవి లేకుండా పోయాయి. ఈ మిషన్ భగీరథ పథకం ద్వారా అత్యధికంగా లబ్ధి పొందుతున్న జిల్లాల్లో నల్గొండ, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, ఆదిలాబాద్ ఉన్నాయని తెలంగాణ స్టేట్ స్టాటిస్టికల్ అబ్స్ట్రాక్ట్ 2021 ఇండెక్స్ తెలిపింది. రాష్ట్రంలోని వంద శాతం గ్రామీణ నివాస ప్రాంతాలకు 2021 నాటికి పైపుల ద్వారా నీటి సరఫరాను చేశారు.



# భువనేశ్వరికి సంఘీభావం తెలిపిన 'కాసాని'

**విశాల భారతి, హైదరాబాద్:** తెలుగుదేశంపార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరిని గురువారం రాజమండ్రిలో టీటీడీపీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ కలిసి సంఘీభావం తెలియజేశారు. గత నెల సెప్టెంబర్ 10న చంద్రబాబు నాయుడును ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అక్రమంగా అరెస్ట్ చేసి రాజమహేంద్రవరం సెంట్రల్ జైల్లో రిమాండ్లో ఉంచిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో తెలుగుదేశం పార్టీ తెలంగాణ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ తెలంగాణ టీడీపీ నాయకులతో కలిసి రాజమండ్రి చేరుకొని అక్కడే బస చేసిన నారా భువనేశ్వరిని కలిసి సంఘీభావం తెలిపారు. పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు, రిమాండ్ ను నిరసిస్తూ నారా, నందమూరి కుటుంబ సభ్యులకు ఈ సందర్భంగా కాసాని జ్ఞానేశ్వర్ తన నైతిక మద్దతును తెలియజేశారు. కాసాని జ్ఞానేశ్వర్ వెంట టీడీపీ జాతీయ క్రమశిక్షణ కమిటీ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, జాతీయ కార్యదర్శి కాసాని వీరేష్, బిసి సెల్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీపతి సతీష్, ఎస్సి సెల్ రాష్ట్ర అధ్యక్షుడు పొలంపల్లి అశోక్, రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మేకల భిక్షపతి ముదిరాజ్, నల్గొండ పార్లమెంటు అధ్యక్షుడు కసిరెడ్డి శేఖర్ రెడ్డి, తదితరులు ఉన్నారు. ప్రపంచం వ్యాప్తంగా చంద్రబాబుకు మద్దతు లభించింది.. ఆయన కడిగిన ముత్యంలా త్వరలో బయటకు వస్తారు కాసాని జ్ఞానేశ్వర్. జాతీయ స్థాయిలో సీనియర్ నేతగా ఉన్న చంద్రబాబుపై ఎలాంటి అవినీతి మచ్చలేదని, రాజకీయ కక్ష్యసాధింపులో భాగంగానే జగన్ ప్రభుత్వం ఆయన్ని అక్రమ కేసులు బనాయించిందని జ్ఞానేశ్వర్ అన్నారు. నారా చంద్రబాబు నాయుడు ఏ తప్పు చేయలేదని ప్రపంచం మొత్తానికి తెలుసన్నారు. తెలుగు రాష్ట్రాల అభివృద్ధి ప్రధాతగా, ఐటీ వైభవ మూల విరాట్ గా, రాష్ట్ర ఆర్థిక సంపత్తిని 10 వేల కోట్ల నుండి 60 వేల కోట్లకు తీసుకెళ్లిన విజనరీ లీడర్ గా ఆయన్ని తెలుగు ప్రజలే కాకుండా ప్రపంచం మొత్తం గుర్తించి గర్విస్తుందని పేర్కొన్నారు. అక్రమ కేసుల నుండి కడిగిన ముత్యంలా చంద్రబాబు గారు త్వరలోనే బయటకు వస్తారని, తెలుగుదేశం పార్టీ శ్రేణులు యావత్తు చంద్రబాబుతో పాటు నారా, నందమూరి కుటుంబాలకు బాసటగా ఉన్నాయని నారా భువనేశ్వరికి జ్ఞానేశ్వర్ వివరించారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ ఆంధ్రప్రదేశ్లో అధికారంలోకి రావడం తథ్యమని అన్నారు. ఓటమిని గ్రహించే వైఎస్ జగన్ చంద్రబాబును నేరుగా ఎదుర్కొలేక ఆయనపై అక్రమ కేసుల్లో ఇరికించే కుట్రకు తెరలేపాడని, జగన్ కుయుక్తులను తెలుగు ప్రజలు తిప్పికొడతారని కాసాని పేర్కొన్నారు. గెలుపు లక్ష్యం చేరుకునేదాకా టీడీపీ కేడర్ పోరాటాలకు సిద్ధం కావాలని, తెలంగాణ రాష్ట్రంలోనూ టీడీపీ పునర్ వైభవం దిశగా ఎన్నికల్లో సత్తా చాటుతామని కాసాని జ్ఞానేశ్వర్ స్పష్టం చేశారు.



# యూత్ లీడర్లు సైనికుల్లా పనిచేయాలి

- **టీపీసీసీ ఉపాధ్యక్షుడు చామల కిరణ్ కుమార్‌రెడ్డి**

**శాలిగౌరారం, విశాల భారతి:** శాలిగౌరారం మండల కేంద్రంలోని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పాకాల సతీష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ బూత్ స్థాయి శిక్షణ శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టీపీసీసీ ఉపాధ్యక్షుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ నాయకులు సైనికుల్లాగా పని చేయాలని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలన్నారు. ఉప్పలంచ గ్రామం బీఆర్ఎస్ పార్టీ నుంచి టీపీసీసీ ఉపాధ్యక్షులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో అన్నెబోయిన సుధాకర్ , వడ్లకొండ పరమేష్ చెడే మహేందర్ , పెరమండ్ల నరేష్ ,కోక సాయి,కట్లకుంట రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతి, సంప్రదాయానికి ప్రతీక బతుకమ్మ



**ఆమనగల్లు, విశాల భారతి :**తెలంగాణ అస్తిత్వానికి.. సంస్కృతీ, సంప్రదాయాలకు ప్రతీకగా భావించే పండగ బతుకమ్మ పండుగ అని కడ్తాల్ సర్పంచ్ గూడూరు లక్ష్మీ నరసింహారెడ్డి అన్నారు. గ్రామంలో బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా జరుపుకోవడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు సర్పంచ్ తెలిపారు. ముఖ్యంగా మహిళలకు ఇబ్బందులు కలగకుండా బతుకమ్మ ఘాట్ దగ్గర, చెరువు కట్ట మీద విద్యుత్ దీపాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తొమ్మిది రోజులపాటు జరిగే బతుకమ్మ సంబరాలలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డికి మాతృ వియోగం



**బాల్కొండ, విశాల భారతి:** రాష్ట్ర ఆర్ అండ్ బి శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి మాతృమూర్తి వేముల మంజులమ్మ గురువారం హైదరాబాద్ లోని హాస్పిటల్ లో చికిత్స పొందుతూ కాలం చేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న ఆమెను గత రెండు నెలలుగా హైదరాబాద్ హాస్పిటల్ లో చికిత్స అందిస్తున్నారు. పరిస్థితి విషమించి హాస్పిటల్ లో మృతిచెందారు. బాల్కొండ నియోజకవర్గం వేల్పూర్ స్వగ్రామంలో శుక్రవారం ఉదయం మంజులమ్మ అంత్యక్రియలు జరగనున్నాయి.



# అవినీతి పాలనను అంతం చేయాలి

- **కాంగ్రెస్ నాయకుడు ముత్యాల సునీల్ కుమార్**

**బాల్కొండ, విశాల భారతి:**బాల్కొండ నియోజకవర్గం ఏర్గట్ల మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకుడు ముత్యాల సునీల్ కుమార్ అవినీతి పాలనపై బాల్కొండ సమరశంఖం పేరుతో ఎన్నికల శంఖారావం పూరించారు. ఆయన మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మినరసింహ స్వామి ఆలయంలో పూజలు నిర్వహించి బస్టాండ్ స్థూపం వద్ద కూడలి మీటింగ్ లో పాల్గొన్నారు. ఈ సంధర్భంగా సునీల్ మాట్లాడుతూ అవినీతి పాలనకు ఏర్గట్ల నుండే అంతం పాడాలని పిలుపునిచ్చారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో నియోజకవర్గంలో మంత్రి ప్రశాంత్ రెడ్డి విపరీతమైన దోపిడి చేశాడని, ఈ దోపిడీ పాలనకు తెరదించి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దెనెక్కించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే రైతులకు ఏకకాలంలో 2 లక్షల ఋణమాఫీ చేస్తామని, రైతులకు పెట్టుబడి సాయం 15వేలు అందిస్తామని తెలిపారు. భూమి లేని వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12వేలు సాయం అందిస్తామని తెలిపారు. మహాలక్ష్మి పథకం ద్వార ప్రతీ మహిళ ఖాతాలో ప్రతీ నెల 2500 రూపాయాలు వేస్తామన్నారు. గృహజ్యోతి పథకం ద్వారా ప్రతీ కుటుంబానికి 200 యూనిట్లలోపు ఉచిత కరెంటు,ప్రతీ మండలంలో తెలంగాణ ఇంటర్ నేషనల్ స్కూల్స్,విద్యార్థులకు విద్య కార్డులు అందిస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ళు కట్టుకోవడానికి 5 లక్షల సాయం,ఇంటి స్థలం అందిస్తామని తెలిపారు. అన్ని రకాల పింఛను 4000 లకు పెంచుతామని, ఆరోగ్యశ్రీ పథకం ద్వారా 10 లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ కాంగ్రెస్ టికెట్ ప్రవీణ్ రెడ్డికే

- **సింగిల్ విండో మాజీ అధ్యక్షులు రాజిరెడ్డి**



**సైదాపూర్, విశాల భారతి:**మాజీ హుస్నాబాద్ శాసనసభ్యులు అల్గిరెడ్డి ప్రవీణ్ రెడ్డికే హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ టికెట్ వస్తుందని వెన్నంపల్లి వ్యవసాయ సహకార సంఘం మాజీ అధ్యక్షుడు సారబుడ్ల రాజిరెడ్డి తెలిపారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో 162 గ్రామాలు ఉండగా, ఇప్పటికే 82 గ్రామాలలో గడపగడపకు కాంగ్రెస్ పార్టీ పల్లె పల్లెకు ప్రవీణ్ అన్న అనే కార్యక్రమం చేపట్టారు. ఇట్టి కార్యక్రమానికి మంచి స్పందన వచ్చిందని, మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. ప్రవీణ్ రెడ్డికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపిస్తామని హామీ ఇచ్చారు. ప్రవీణ్ రెడ్డి నిస్వార్ధపరుడు, ముల్కనూర్ బ్యాంక్ అధ్యక్షునిగా ఎన్నో సేవలు అందించారు. గతంలో హుస్నాబాద్ ఎమ్మెల్యే ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి ఈ నియోజకవర్గంలో కనిపిస్తుంది అని అన్నారు. తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ రుణం తీర్చుకోవాలంటే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే

- **ప్రజల సంక్షేమం కోసమే ఆరు గ్యారంటీలు**
- **బి.ఆర్.ఎస్ పార్టీ ఇంటికి వెళ్ళడం ఖాయం**



**ఆమనగల్లు, విశాల భారతి :**తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన ఏఐసీసీ అధినేత్రి సోనియాగాంధీ ప్రజల సంక్షేమం కోసం ఆరు గ్యారంటీ పథకాలను ప్రకటించారని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి అన్నారు. గురువారం తలకొండపల్లి మండలంలోని రాంపూర్ గ్రామపంచాయతీ, సంగాయిపల్లి గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోని కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి మాట్లాడుతూ రాబోయే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. బి.ఆర్.ఎస్ పార్టీ ఇంటికి వెళ్ళడం ఖాయమని, కేసీఆర్ మాటలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని వివరించారు. సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీలలో మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ప్రతి నెలా రూ.2 వేలు సాయం. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం. రూ.500లకే గ్యాస్ ఇవ్వనున్నట్లు తెలిపారు. రైతు భరోసా కింద రైతులు, కౌలు రైతులకు ఏటా రూ. 15వేలు ఇవ్వనున్నట్లు చెప్పారు. గృహాజ్యోతి ద్వారా ప్రతి కుటుంబానికి 200 యూనిట్లు వరకు ఉచిత కరెంటు, ఇళ్లు లేని వారికి ఇంటి స్థలంలో నిర్మాణానికి రూ. 5 లక్షలు, ఉద్యమకారుల కుటుంబాలకు 200 చదరపు గజల స్థలం ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు,ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

**బాల్కొండ, విశాల భారతి:**బాల్కొండ నియోజకవర్గం మెండోర మండలం బుస్సాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున గురువారం బాల్కొండ కాంగ్రెస్ నాయకుడు ముత్యాల సునీల్ కుమార్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. బిఆర్ఎస్ హయంలో ప్రజలకు అన్యాయం జరిగిందని, ప్రజల ఆకాంక్షలకు వ్యతిరేఖంగా పరిపాలన జరుగుతుందని, బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు భరించే స్థితిలో లేరని, కాంగ్రెస్ పార్టీ గెలుపుతోనే ప్రజలకు న్యాయం జరుగుతుందని చేరినవారు తెలిపారు. ముత్యాల సునీల్ కుమార్ ప్రజలకు 15 ఏళ్ళుగా నిరంతర సేవ చేస్తున్నారని ఆయన నాయకత్వం ఇప్పుడు బాల్కొండ నియోజకవర్గానికి అత్యవసరం అని అన్నారు. చేరిన వారిలో మాజీ ఉపసర్పంచ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నూతిపల్లి శ్రీనివాస్, బిఆర్ఎస్ మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు సామ సాయ రెడ్డి,మాజీ సర్పంచ్ ఈరవత్రి అంజయ్య, కొత్తపల్లికి చెందిన బీజెపి పాశపు రమేష్, బుస్సాపుర్ గ్రామానికి చెందిన 50మంది నాయకులు చేరారు. ఈ సంధర్భంగా వారందరికీ ముత్యాల సునీల్ కుమార్ ఖండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. 40 రోజులు కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొత్తింటి ముత్యంరెడ్డి,సల్ల బోజెందర్,జక్కుల శ్రీనివాస్,ఏనుగు సాయిరెడ్డి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలల్లో అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు

- **రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి తెచ్చిన విద్యార్థులు**

**ఆమనగల్లు, విశాల భారతి :**బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో... బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ పాఠశాల విద్యార్థినిలు, ఉపాధ్యాయులు బతుకమ్మ ఆడుతూ బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. శుక్రవారం దసరా సెలవులను దృష్టిలో పెట్టుకొని పాఠశాల చివరి పనిదినం రోజు అమనగల్లు, కడ్తాల్, తలకొండపల్లిలో బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. చేతిలో బతుకమ్మలతో వయోభేదం లేకుండా బతుకమ్మ ఆటలకు పాఠశాల విద్యార్థులు, మహిళలు వేడుకల్లో పాల్గొని బతుకమ్మ పాటలతో ప్రతిధ్వనిస్తూ ఆ ప్రాంగణమంతా పండగ వాతావరణం నెలకొంది. విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి రంగుల పూలతో బతుకమ్మలను పేర్చి బతుకమ్మ ఆడారు. ఈ సందర్భంగా బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు.

# జీవన్ రెడ్డిని మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపించండి

- **కంటి ముందు అభివృద్ధి ఇంటి ముందు అభ్యర్థి**




**ఆర్మూర్, విశాల భారతి:**గురువారం నుంచి తమ ప్రచారం వినూత్నంగా ఉంటుంది. ప్రతిపక్షాలను విమర్శించడం గాని తిట్టడం గాని ఉండదు. అభివృద్ధిని చూసి మాత్రమే ఓటెయ్యండి అని ప్రజలని కోరడం జరుగుతుంది. ఎర్ర జొన్నల గురించి ధర్నా చేసి తను గెలిచిన 11 రోజుల్లో ఎర్ర జొన్న బకాయిలు ఇప్పిస్తా అని.. కెసిఆర్ చేతుల మీదుగా రైతులకు ఎర్రజొన్న బకాయిలు 11 కోట్లు ఇప్పించిన ఘనత జీవన్ రెడ్డిది. మిషన్ భగీరథను మొట్టమొదటిగా తెలంగాణలోనే కేసీఆర్ చేత శంకుస్థాపన చేయించిన ఘనత ఎమ్మెల్యే జీవన్ రెడ్డిది. ఎన్నో సంవత్సరాల ఆర్మూర్ పట్టణ ప్రజల కల ఆర్టీసీ బైపాస్ రోడ్డుని అలాగే ఆర్మూర్లో డివైడర్ ని ఏర్పాటు చేసి సెంట్రల్ లైటింగ్ సిస్టం అంబేద్కర్ చౌరస్తా నుంచి మామిడిపల్లి చౌరస్తా వరకు ఏర్పాటు చేసి 120 కోట్లతో ఉమ్మెడ పంచ కూడా బ్రిడ్జిలు నిర్మాణం చేసి ప్రజలకు ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. ఆలూరు, ఆర్మూర్ బైపాస్ రోడ్డు వెల్మల్ బైపాస్ రోడ్డు నందిపేట్ బైపాస్ రోడ్డు ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో బైపాస్ రోడ్లు నిర్మించిన బైపాస్ రోడ్ల నిర్మించారు. ఆర్మూర్ నుంచి నిజామాబాద్ వరకు ఫోర్ వే లైన్ ఏర్పాటు చేశారు. ఆర్మూర్ కు 100 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేయడమే కాకుండా డయాలసిస్ సెంటర్ ని తీసుకొచ్చిన ఎందరో పేదలకు దూరమవుతున్న కార్పొరేట్ వైద్యాన్ని అందుబాటులోకి తెచ్చిన చరిత్ర జీవన్ రెడ్డిది. తెలంగాణ రాష్ట్రంలోని ఏ నియోజకవర్గంలో లేని విధంగా ప్రతి కుల సంఘానికి కళ్యాణ మండపాలు ఏర్పాటు చేసిన ఘనత ఎమ్మెల్యే ది ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసిన జీవన్ రెడ్డిని గెలిపించాల్సిందిగా కోరుకోవడం జరిగింది.



# బిజెపి నుండి కాంగ్రెస్ లో చేరికలు

**బాల్కొండ, విశాల భారతి:** బాల్కొండ నియోజకవర్గం భీమ్‌గల్ మండలం గోన్ గొప్పుల గ్రామానికి చెందిన బిజెపి నాయకులు, కార్యకర్తలు నరేందర్ నేనావత్, జీవన్, నరేష్, రాజేశ్, రవీందర్, తరుణ్, శ్రీకాంత్,రఘు,రాజ్ కుమార్, మహేందర్, గణేష్,స్వామి, వినోద్,నరేష్,సీతారాం కాంగ్రెస్ నాయకుడు ముత్యాల సునీల్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి సునీల్ కుమార్ పార్టీ ఖండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రజలు అధికార అరాచకాలకు వ్యతిరేఖంగా నియోజకవర్గంలో మార్పు కోరుకుంటున్నారని, అహంకారాన్ని ఓడించి ప్రేమను గెలిపించు కోవాలని అనుకుంటున్నారని సునీల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భోజగౌడ్,చరణ్ గౌడ్, సుదర్శన్ గౌడ్,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఆకునూరు పాఠశాలలో బతుకమ్మ సంబరాలు

**సైదాపూర్, విశాలభారతి:** మండలంలోని ఆకునూరు ఉన్నత పాఠశాలలో గురువారం పాఠశాల పనిదినం చివరి రోజు కావడంతో ముందస్తు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆటపాటలతో విద్యార్థులు ఉల్లాసంగా బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బొట్ల రామస్వామి మాట్లాడుతూ బతుకమ్మ పండుగ ప్రకృతి అనుసంధానమైన పండుగ అని అన్నారు. నవరాత్రులు దుర్గామాతను పూజించడం ఈ పండుగ ఆనవాయితీ అని అన్నారు. తెలంగాణలో పుట్టి తెలంగాణలో పెరిగి నేడు ప్రపంచవ్యాప్తంగా తెలుగు ప్రజలు బతుకమ్మను ఆడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బొట్ల రామస్వామి, ఉపాధ్యాయులు హన్మండ్ల భాస్కర్, బైరి సుధాకర్, గూడూరు రవీందర్ రెడ్డి, శాంత కుమార్ సింగ్, గోదారి సమ్మయ్య, కోట సమ్మయ్య, భక్తు రాజకుమార్, విజయ్ కుమార్, అంబిక రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# గడప గడపకు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు

- **యువజన కాంగ్రెస్ సోషల్ మీడియ జిల్లా కోఆర్డినేటర్ మహేష్ గౌడ్**



**సైదాపూర్, విశాల భారతి :**కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యులు బీసీ డిక్లరేషన్ కమిటీ చైర్మన్ పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు నిన్న సైదాపూర్ మండల పరిధిలోనీ సోమారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను గడపగడపకు ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మహేష్ గౌడ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న మోసాలను వివరించారు. తెలంగాణ కోసం యావత్ సకల జనుల సమ్మె, విద్యార్థుల ఆత్మబలిదానాలు చూసి చలించి తెలంగాణ రాష్ట్రాన్ని సాకారం చేసిన గొప్ప నాయకురాలు సోనియా గాంధీ "6గ్యారెంటీ స్కీమ్"పథకాన్ని గడప గడపకు వెళ్లి పథకాల గురించి ప్రజలకు వివరించారు. తెలంగాణ ఇచ్చిన మన కాంగ్రెస్ సత్తా ఏందో చూపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ ఉపాధ్యక్షులు పడాల మొగిలి, బండి శ్రీనివాస్, అనగొని అశోక్, వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# నిజాంబాద్ రూరల్ లో ముమ్మర ప్రచారం

- **గిరిజన బిడ్డను ఆశీర్వదించాలని కోరిన శివరాం మహారాజ్**
- **కాంగ్రెస్ ఎన్సిపి అభ్యర్థిగా ప్రచారం ప్రారంభం.**

**నిజామాబాద్, విశాల భారతి:**రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎన్సీపీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా శివరాం మహరాజ్ భారీ మెజార్టీతో గెలిపించాలని రూరల్ ఎన్సిపి అభ్యర్థి శివరామరాజు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా రూరల్ మండలంలోని డిచ్పల్లి మండలంలోని ప్రచారంలో భాగంగా రాంపూర్ తండా, మిట్టపల్లి తండా, యానం పల్లి తండా, నాయక్ తండాలో ప్రచారం చేశారు. సేవాలాల్ మహారాజ్ చెప్పిన మార్గంలో నడుస్తామని బంజారా సమాజంలో మొట్టమొదటిసారి నిజామాబాద్ జిల్లాకు ఒక బంజారా ఎమ్మెల్యే పోటీ చేయడం చాలా గొప్ప విషయమని అన్నారు. ప్రజల్లో బంజారా ఎమ్మెల్యే కావాలని అందుకే నేను ముందుకొచ్చానని శివరామరాజు అన్నారు. ముమ్మరంగా ప్రచారంలో పాల్గొంటూ.. తండాల్లో అనేకమంది ప్రజలు శివరాం మహారాజ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ఎన్సీపీలో చేరారు.



## ఇంటింటికి ఏమాజి గడప గడపకు బిజేపి

■ **ఎమ్మెల్యేగా గెలిపించాలని కొయ్యల ఏమాజి విజ్ఞప్తి**

**బెల్లంపల్లి, విశాల భారతి:** నవంబర్ 30వ తేదీన జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ తరపున పోటీ చేస్తున్న తనకు బెల్లంపల్లి ఎమ్మెల్యేగా ఒక్కసారి అవకాశం ఇవ్వాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, బెల్లంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి కొయ్యల ఏమాజి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే అభివృద్ధి అంటే ఎలా ఉంటుందో చేసి చూపిస్తానని ఏమాజి ప్రజలను కోరారు. గురువారం బెల్లంపల్లి మండలంలోని చకేపల్లి గ్రామంలో " ఇంటింటికి ఏమాజి గడప గడపకు బిజెపి" కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి భారతీయ జనతా పార్టీ కరపత్రాలను పంచారు. ఈ సందర్భంగా ఏమాజి గ్రామంలో ఉన్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్, బి ఆర్ ఎస్ అభ్యర్థులను చిత్తుగా ఓడించాలని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కేశవ్ రెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు అజ్మీరా శ్రీనివాస్, దూది ప్రకాష్, ప్రభాకర్, శ్రావణ్ కుమార్, సోమన్న, లక్ష్మణ్, సూర్యం గ్రామస్థులు పాల్గొన్నారు.

# బెల్ట్ షాపులను నియంత్రించాలి

■ **సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు రమేష్**




**పాలకుర్తి, విశాల భారతి :** పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో మద్య మాఫియాను అరికట్టడంలో ఎక్సైంజ్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో గ్రామాలలో పుట్టగొడుగుల్లా బెల్ట్ షాపులు పుట్టుకొస్తున్నాయని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్ విమర్శించారు. గురువారం పాలకుర్తి నియోజకవర్గం వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు ఐలమ్మ స్మారక భవనంలో సిపిఎం మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సిపిఎం మండల నాయకులు సోమసత్యం అధ్యక్షత వహించారు. ఈసందర్బంగా రమేష్ పాల్గొని మాట్లాడుతూ" వివిధ గ్రామాలలో వైన్ షాపు యజమానులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని బెల్ట్ షాపులు విచ్చలవిడిగా ఉండటంవల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని బెల్టు షాపు వాళ్లు అధిక ధరలకు మధ్యాన్ని అమ్ముతూ మద్యం ప్రియుల జేబులు గుల్లా చేస్తూనే మరోవైపు వారి ప్రాణాలతో చెలగాటం ఆడుతుంటే వైన్ షాపు యజమానులు సిండికేట్ గా మారి బెల్ట్ షాపుల దందాను నడిపిస్తుంటే సంబంధిత ఎక్సైంజ్ అధికారులు పట్టించుకోవడంలేదని మద్యం ప్రియులు వాపోతున్నారు బెల్టు షాపుల వల్ల గ్రామాలలో ఉదయం నుండి మొదలుకొని రాత్రి పగలు తేడా లేకుండా జోరుగా మద్యం అమ్మకాలు కొనసాగుడంతో బెల్ట్ షాపుల్లో మద్యం ఏరులై పాడుతుందని ఎలాంటి అనుమతులు లేకుండా గ్రామాలలో బెల్ట్ షాపులు వందల సంఖ్యలో వెలుస్తున్నాయని అసెంబ్లీ ఎన్నికలు సహజంగా జరగాలంటే గ్రామాలలో బెల్ట్ షాపులను నియంత్రించాలని ఇంత జరుగుతున్న ఎక్సైంజ్ అధికారులు చోద్యం చూస్తున్నారు కానీ షాపు యజమానులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా ఎక్సైంజ్ అధికారులు నిద్రమత్తు విడిచి బెల్ట్ షాపులను నియంత్రించాలని అధిక ధరలకు విక్రయిస్తున్న బెల్ట్ షాపుల యజమాన్యంపై చర్యలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న మండల కార్యదర్శి మాచర్ల సారయ్య నాయకులు ముసుకు ఇంద్రారెడ్డి బెల్లి సంపత్ తదితరులు పాల్గొన్నారు.



## ఎలక్షన్‌కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

■ **రామన్నపేట ఎస్సై ఎం. లక్ష్మయ్య**

రామన్నపేట, విశాల భారతి: ఎలక్షన్‌కోడ్ అమలులో ఉన్నందున రూ.50 వేలకు మించి నగదు తరలిస్తే ఆధారాలు తప్పనిసరిగా చూపించాలని , లేకపోతే సీజ్ చేస్తామని రామన్నపేట ఎస్సై ఎం. లక్ష్మయ్య తెలిపారు. గురువారం రామన్నపేట పట్టణ కేంద్రంలో సిరిపురం ఎక్స్ రోడ్ వద్ద ఎస్సై తన పోలీసుల బృందంతో వాహనాల తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా ఎలక్షన్‌కోడ్‌ను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సోషల్‌మీడియాలో వివాదాస్పదమైన పోస్టులు పెట్టినా కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. రూల్స్‌కు విరుద్ధంగా బెల్ట్‌షాపులు నిర్వహించినా.. చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.






## బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో "పిల్లల కోసం" కార్యక్రమం

**బెల్లంపల్లి, విశాల భారతి:** బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో 'పిల్లల కోసం' అనే ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల కామర్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కాంపల్లి శంకర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.

**హైదరాబాదులో శిక్షణ..బెల్లంపల్లిలో అవగాహన:** జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలను విస్తృతం చేయడంలో భాగంగా రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి ప్రోగ్రాం ఆఫీసర్లను ఎంపిక చేసి ఈ నెల 6, 7 తేదీల్లో హైదరాబాదులో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ మాస్టర్స్ ట్రైనింగ్ ఇచ్చారు. ఇందులో భాగంగా బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి కామర్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్, ఎన్ఎస్ఎస్ యూనిట్ 1 ప్రోగ్రాం ఆఫీసర్ కాంపల్లి శంకర్ శిక్షణకు హాజరయ్యారని ప్రిన్సిపాల్ ఎం గోపాల్ తెలిపారు. ఈ విషయంపై వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ టీఎస్ ప్రవీణ్ కుమార్, అకాడమిక్ కోఆర్డినేటర్ పి శ్రీలత హర్షం వ్యక్తం చేశారు. కాగా, ట్రైనింగ్ క్యాంపులో తెలుసుకున్న అనేక విషయాలతో పాటు "పిల్లల కోసం" అనే ప్రత్యేక కార్యక్రమం వివరాలను ఈ సందర్భంగా గురువారం కళాశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ కాంపల్లి శంకర్ అధ్యాపకులు విద్యార్థులతో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.






## జోనల్ గేమ్స్ కు సిద్ధమైన క్రీడామైదానం

**బెల్లంపల్లి, విశాల భారతి:** తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (సి ఓ ఈ) బెల్లంపల్లి క్రీడా మైదానం గురువారం నుండి నాలుగు రోజులపాటు జరగనున్న క్రీడా పోటీలకు ముస్తాబయింది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఐనాల సైదులు మాట్లాడుతూ సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ప్రతి విద్యా సంవత్సరం విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాలను పెంపొందించడం ఒలంపిక్స్ క్రీడలే లక్ష్యంగా విద్యార్థులకు జోనల్ స్థాయి, రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా అక్టోబర్ 13 నుండి 16 వరకు రాష్ట్ర వ్యాప్తంగా 20 క్రీడ వేదికల మీద జోనల్ లెవెల్ లో గేమ్స్ అండ్ స్పోర్ట్స్ నిర్వహిస్తుందన్నారు. జోన్ వన్ (కాలేశ్వరం జోన్) కు సంబంధించిన కొమరం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, ములుగు జిల్లాలకు సంబంధించిన బాలురకు బెల్లంపల్లి సి ఓ ఈ లో జోనల్ స్థాయి క్రీడా పోటీలు జరుగుతాయన్నారు. మొత్తం 11 అంశాలలో గేమ్స్, అథ్లెటిక్స్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అందుకోసం బెల్లంపల్లి సి ఓ ఈ క్రీడా మైదానంను గత 15 రోజుల నుండి సర్వాంగ సుందరంగా సిద్ధం చేసినట్లు ఆయన తెలిపారు. 200 మీటర్ల రన్నింగ్ ట్రాక్ శాశ్వత నిర్మాణం చేసినట్లు తెలిపారు. ఈ క్రీడా పోటీలకు హాజరయ్యే సుమారు 1200 మంది విద్యార్థులకు వసతి భోజన సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రిన్సిపల్ తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

## మానవత్వం చాటుకున్న బీఆర్ఎస్ నేత



**శాలిగౌరారం, విశాలభారతి:** శాలిగౌరారం మండలం రామగిరి గ్రామానికి చెందిన నిరుపేద సారబుడ్ల రాములు (80) అనారోగ్యం తో గురువారం మరణించాడు.మృతుడు రాములు బాల్యం లో గ్రామానికి చెందిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చాడ లోకేందర్ రెడ్డి ఇంటి లో పనిమనిషి గా చేశాడు.రాములు మరణ వార్త తెలుసుకున్న లోకేందర్ రెడ్డి రామగిరి గ్రామానికి చేరుకొని రాములు భౌతిక ఖాయం పుష్ప గుచం ఉంచి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. లోకేందర్ రెడ్డి ఆ కుటుంబానికి అండగా నిలబడి 20 వేల రూపాయల ఆర్థికసాయం చేయడం తో పాటు సి.వి.ఆర్ కాలేజీ యాజమాన్యం సారబుడ్ల మధుసూదన్ రెడ్డి తో 25 వేల రూపాయల ఆర్థిక సాయం కుటుంబ సభ్యులకు అందజేసేందుకు కృషి చేశారు. మొత్తం 45 వేల రూపాయలు అందజేశారు.అంత్యక్రియల్లో పాల్గొని లోకేందర్ రెడ్డి పాల్గొని రాములు "పాడె "ను మోశారు..ఈ కార్యక్రమం లో బి.ఆర్.ఎస్. మండల ప్రధాన కార్యదర్శి చాడ హరీష్ రెడ్డి, రామగిరి సర్పంచ్ బండారు శంకర్.గ్రామస్థులు పాల్గొన్నారు.



## పరెడ్డిగూడెం ప్రైమరీ స్కూల్లో బతుకమ్మ సంబరాలు

**గరిడేపల్లి, విశాల భారతి :** దసరా సెలవులు పురస్కరించుకొని ప్రాథమిక పాఠశాలలో బతుకమ్మ సంబరాలు నిర్వహించినట్లు ప్రధానోపాధ్యాయులు గుగులోతు సైదా నాయక్ తెలిపారు. గురువారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం పరెడ్డిగూడెం ప్రాథమిక పాఠశాల విద్యార్థులతో రేపటితో దసరా సెలవులు కావడంతో కలిసి ఆడి, పాడి బతుకమ్మ సంబరాలు నిర్వహించామన్నారు. సెలవుల్లో విద్యార్థులందరూ ఇంటి దగ్గరే ఉండి శ్రద్ధగా చదువుకొని పాఠశాలలో పెట్టిన హోంవర్క్ చేసుకొని, సెలవులకు దూరప్రాంతాలకు వెళ్లకుండా గ్రామంలో ఉండి దసరా పండుగ నిర్వహించుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు రజిత,అంగన్వాడి టీచర్ సుగుణ, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



## సేవాలాల్ సేన బయ్యారం మండలాధ్యక్షుడిగా విక్రమ్ నాయక్

**బయ్యారం, విశాల భారతి:** బయ్యారం మండలం జగన్నా తండా గ్రామానికి చెందిన గూగులోతు విక్రమ్ నాయక్ ను బయ్యారం మండల అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. తన ఎన్నికకు సహకరించిన సేవాలాల్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధరావత్ వెంకన్న నాయక్, సేవాలాల్ సేన మహబూబాద్ జిల్లా అధ్యక్షులు నందులాల్ నాయక్, సేవాలాల్ సేన మహబూబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య రవి నాయక్, సేవాలాల్ సేన జిల్లా కార్యదర్శి తేజావత్ రవీందర్ నాయక్, కు నా ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నాను సమస్యలపై జాతి సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తానని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన బయ్యారం మండల నాయకులు అభిరామ్ నాయక్, రమేష్ నాయక్, మంగీలాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.




## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నోట్‌బుక్స్ పంపిణీ

■ **హెడ్ మాస్టర్ రాజేశ్**

**నేరేడుచర్ల, విశాల భారతి :** లయన్స్ క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో నోటు పుస్తకాలు పంపిణీ చేసినట్లు ప్రధానోపాధ్యాయులు వి రాజేష్ తెలిపారు.గురువారం సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం లాల్ లక్ష్మీపురం ప్రాథమిక పాఠశాల లో లైన్స్ క్లబ్ అధ్యక్షులు చల్లా ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థులకు నోటు పుస్తకాల, పెన్నులు,పెన్సిల్స్ పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్బంగా అధ్యక్షులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో పేద పిల్లలకు క్లబ్ ఆధ్వర్యంలో అనేక పాఠశాలలకు నోట్ పుస్తకాల పంపిణీ మరియు ఆరోగ్య రీత్యా దినస్థితిలో ఉన్న పేదలకు కూడా సేవలను విరివిగా అందిస్తుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ సభ్యులు రవీందర్ రెడ్డి, ఎం సైదులు, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## బెంచ్ ప్రెస్ పోటీలకు సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారులు

**భద్రాచలం, విశాల భారతి:** ఈ నెల 15వ తేదీన డోర్నకల్ లో జరిగే బెంచ్ ప్రెస్ పోటీలకు భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ సెంటర్ నుండి 16 మంది క్రీడాకారులు ఉండగా అందులో క్రీడాకారులు , క్రీడాకారిణి లు ఉన్నారని సిటీ స్టైల్ జిమ్ కోచ్ జివి రామిరెడ్డి తెలిపారు. ఈ పోటీలలో క్రీడాకారులు, గాలి రామ్మోహన్రావు, మహంతి వెంకటకృష్ణాజీ ( సుధా జ్యువెలర్స్ అధినేత ) గుగులోతు శోభన్ నాయక్ ( ఫారెస్ట్ డిప్యూటీ రేంజర్ ఆఫీసర్ ) గుమ్మడి లీల శ్రీనివాస్, మోతుకూరి పవన్, కంభం భాను ప్రసాద్, అంజిరెడ్డి, ఎండి మదీనా, వెలిశాల మురళి, బెజ్జంకి సాయి తేజ్, ఎస్ భరత్, వి కాశి, కే కిరణ్, కృష్ణమూర్తి, క్రీడాకారిణి లు, మామిడి భూమిక, జక్కా సోనీ లు ఉన్నారని తెలిపారు వీరిలో కొంతమంది కొత్త వాళ్ళు ఉండగా మరి కొంతమంది గతంలో పోటీలలో పాల్గొని జిల్లా రాష్ట్ర , జాతీయస్థాయిలో కూడా సత్తా చాటారని జిమ్ కోచ్ జివి రామిరెడ్డి తెలిపారు.



## బొల్లం మల్లయ్య యాదవ్ గెలవాలని పూజలు

**నడిగూడెం, విశాలభారతి :** కోదాడ శాసన సభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ రెండోసారి విజయాన్ని కాంక్షిస్తూ మండల కేంద్రంలోని రామాలయంలో టిఆర్ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో గడప గడపకు ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## పేరూరులో క్రికెట్‌టోర్నీ ప్రారంభించిన ఎస్సై

**వాజేడు, విశాల భారతి:** వాజేడు మండల కేంద్రంలో పేరూరు గ్రామంలో అంతర్జాతీయ క్రికెట్ టోర్నమెంట్ గురువారం విక్కింగ్ వారియర్స్ యూత్ ఆధ్వర్యంలో పేరూరు ఎస్సై రమేష్ ప్రారంభించారు ఎస్ఐ మాట్లాడుతూ క్రీడ అనేది ఆరోగ్యానికి చాలా మంచిదని క్రీడాకారులందరూ క్రీడా స్ఫూర్తితో ఆటలో పాల్గొనాలని క్రీడాకారులు మరియు యూత్ పిల్లలు చెడు అలవాటులకు దూరంగా ఉండి మంచి భవిష్యత్తును రూపొందించుకోవాలని క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు ఈ అంతర్జాతీయ టోర్నమెంట్లో 40 జట్లు పాల్గొంటున్నాయి ఈరోజు జరిగిన మ్యాచ్ లో ధర్మవరం జట్టుపై రాంపురం జట్టు విజయం సాధించింది ఈ అంతర్జాతీయ క్రికెట్ టోర్నమెంట్లో ఫైనల్ లో విజయం సాధించిన జట్టుకు 25వేల రూపాయల మొదటి బహుమతి రెండవ బహుమతి 15వేల రూపాయలు బహుమతి అందజేస్తామని విక్కింగ్ వారియర్స్ అధ్యక్షులు బొల్లె సంతోష్ తెలిపారు ఈ కార్యక్రమంలో పేరూరు ఎస్ ఐ రమేష్ మరియు విక్కింగ్ వారియర్స్ అధ్యక్షులు బొల్లె సంతోష్ తాడూరు మనోజ్ కుర్సం దిలీప్ తాడూరి రవి తొర్రెం సుబ్బయ్య భీమేశ్ క్రీడాకారులు పాల్గొన్నారు

## విద్యుత్ షాక్ తో హెల్పర్ మృతి



నేరేడుచర్ల , విశాల భారతి :విద్యుత్ షాక్ తో హెల్పర్ మృతి చెందిన సంఘటన గురువారం సూర్యాపేట జిల్లా నేరెడుచర్ల మండలం పత్తేపురం గ్రామంలో చోటు చేసుకుంది. స్థానిక ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం పత్తేపురం గ్రామానికి చెందిన మచ్చ కృష్ణ(38) గ్రామంలో కరెంట్ హెల్పర్ గా పని పనిచేస్తున్నాడు. గురువారం మధ్యాహ్నం సమయం లో ఫతేపురం గ్రామ శివారులో 11 కేవి కరెంట్ స్తంభం ఎక్కి జంపర్ కలుపుతుండగా ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ కి గురి అయ్యి అక్కడికక్కడే చనిపోయాడు.ఈ ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు నేరేడుచర్ల ఎస్ఐ పరమేశ్‌తెలిపారు

## కాంగ్రెస్ కు ఓటేస్తే మళ్ళీ పాత రోజులే



**బెల్లంపల్లి, విశాల భారతి:** కాంగ్రెస్ కు ఓటేస్తే మళ్లీ పాత రోజులు వస్తాయని బెల్లంపల్లి పట్టణ అదికార ప్రతినిధి కాసార్ల యాదగిరి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 29 గంటల కరెంటు ఇస్తే ఎన్నో తిప్పలు పడ్డాం. రాత్రివేళ పొలాలకు నీళ్లు పెట్టడానికి భయ పడుకుంటూ వెళ్లేవాళ్లం. కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక మంచి రోజులు వచ్చాయి. 24 గంటల ఉచిత కరెంటు ఇస్తున్నారు. ఇప్పుడు కాంగ్రెసోళ్లు 3 గంటల కరెంటు సరిపోతదంటున్నారు. 3 గంటల కరెంటు ఇచ్చేటోళ్లకు ఊళ్లో ఒక్కరం ఓటు వేయం. వాళ్లకు ఓటు వేస్తే కరెంటు మళ్లీ 3 గంటలే వస్తది. అట్లయితే మా పంటలు ఎట్ల పండుతాయి అని అన్నారు. రైతులమంతా ఆలోచించి వచ్చే ఎన్నికల్లో 24 గంటల కరెంటుఇచ్చే బి ఆర్ ఎస్ బలపరిచిన అభ్యర్థి దుర్గం చిన్నయ్యకు ఓటు వేసి గెలిపించి ఆయన రుణం తీసుకోవాలని అన్నారు.

విశాల భారతి
vishalabharathi
Telugu Daily
శుక్రవారం, 13.10.2023 | హైదరాబాద్



# పేదలకు అండగా కాంగ్రెస్‌పార్టీ

**నడిగూడెం,విశాలభారతి:** కాంగ్రెస్ పార్టీ పేదలకు ఎప్పుడు అండగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా కార్యదర్శి కన్నెబోయిన ఉదయశ్రీ రఘువీర్ అన్నారు. గురువారం మండలంలోని రత్నవరం గ్రామంలో ఇటీవల మరణించిన మొలుగూరి లక్ష్మి దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొని మృతురాలు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబ సభ్యులను ఆదుకుంటామని చెప్పారు ఈ సందర్భంగా మృతురాలి కుటుంబ సభ్యులకు 50 కేజీల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ పగడాల పద్మాప్రభాకర్ రెడ్డి,పసుపులేటి వినయ్ వర్ధన్, జొన్నలగడ్డ వీర గోవిందు, వి. యల్. యన్ గౌడ్, మొలుగూరి నరసింహారావు, కలకొండ గోవిందు, గురవయ్య, చెన్నయ్య, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.



# సిద్ధార్థ హైస్కూల్‌లో బతుకమ్మ సంబరాలు

**తొర్రూర్ , విశాల భారతి:** పట్టణ కేంద్రంలో సిద్ధార్థ హై స్కూల్ లో ముందస్తుగా బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. తీరొక్క పూలను తీసుకువచ్చి తీరు తీరుగా పేర్చి ఉపాధ్యాయునిలు బతుకమ్మ పాటలతో కోలాటాలు వేస్తూ ఇంత ఉత్సాహంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ ముత్తినేని సోమేశ్వర రావు, పాఠశాల కరస్పాండెంట్ ముత్తినేని జయప్రకాష్ లో మాట్లాడుతూ విద్యార్థులకు సాంప్రదాయాలు పండుగలకు పట్ల ఇలాంటి కార్యక్రమాలు చేపడుతూ క్రమశిక్షణతో విద్యా బుద్ధులు నేర్పించడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు కే మంజుల విజయలక్ష్మి,పి కవిత, జై కల్పనకోమల, శారద,కృష్ణవేణి, ఎల్లా గౌడ్, ప్రభాకర్, రాజు కుమారస్వామి, తదితర ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# కష్టాల్లో ఉన్న వారిని ఆదుకోవాలి

**తొర్రూరు, విశాల భారతి:** కష్టాల్లో ఉన్నవారిని ఆదుకునేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని లయన్స్ క్లబ్ రీజియన్ చైర్ పర్సన్ డాక్టర్ వి. శారద, జోన్ చైర్ పర్సన్ డాక్టర్ నాగవాణి అన్నారు.లయన్స్ క్లబ్ ఆఫ్ సేవాతరుణి అధ్యక్షురాలు వజినపల్లి శైలజ ఆధ్వర్యంలో తొర్రూరు మండలంలోని పత్తేపురం గ్రామంలో దివ్యాంగునికి వీల్ చైర్ ను అందజేశారు.ఈ సందర్భంగా శారద, నాగావాణిలు మాట్లాడుతూ... సామాజిక సేవా కార్యక్రమాలకు చేయూత అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఆపదలో ఉన్న వారికి అండగా నిలవడం బాధ్యతగా భావించాలని కోరారు. సామాజిక సేవే లక్ష్యంగా సేవాతరుణి ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి శ్రీదేవి రెడ్డి ప్రతినిధులు శ్రీదేవి, వాణి యాకయ్య, ఉమ, సాయి తదితరులు పాల్గొన్నారు.



# బతుకమ్మ' తెలంగాణ ఆడపడుచుల పండుగ

**నేరేడుచర్ల, విశాల భారతి:** బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల పండుగ అని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బట్టు మధు అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు బతుకమ్మ ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో తెలంగాణకు మాత్రమే సొంతమైన బతుకమ్మ పండుగ ఆడపడుచుల పండుగ అని,ఇది తెలంగాణ సంస్కృతికి సంప్రదాయానికి ప్రతీక అని అన్నారు.ప్రకృతి పట్ల ఆరాధనా భావం పెంపొందించే పండుగ అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేపటి నుండి పాఠశాలలకు దసరా సెలవులు ఇవ్వడంతో నేడు బాలికలు రంగురంగుల పూలతో బతుకమ్మలు పేర్చుకుని వచ్చి ఆనందోత్సాహాలతో బతుకమ్మ పాటలకు నృత్యాలు చేశారు. ఉపాధ్యాయినిలు జత కలిశారు. ఉత్సాహ భరితంగా సాగిన బతుకమ్మ వేడుకలను స్థానికులు ఆసక్తిగా తిలకించారు.ఉపాధ్యాయులు నర్సకుమారి పద్మావతి సైదులు రషీద్ ఖాన్ శౌరి కె వి రావు ప్రభాకర్ రెడ్డి అన్నపూర్ణ నర్సింహారావు మాధవి కళ్యాణి భవాని రవి కృష్ణప్రసాద్ కె శ్రీనివాసరావు స్రవంతి కల్పన శ్రీనివాస రెడ్డి లాలు విజయ లక్ష్మి సర్వస్వతి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# లక్షా ఆరు వేల తొమ్మిది వందలు సీజ్

**గరిడేపల్లి ,విశాల భారతి :** ఎన్నికల నియావళి కింద ఒక లక్ష ఆరు వేల తొమ్మిది వందల రూపాయలు సీజ్ చేసిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. స్థానిక ఎస్ ఐ పి.వెంకట్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మునగాల మండలం ఆకుపాముల గ్రామానికి చెందిన వల్లపురెడ్డి ప్రకాష్ రెడ్డి తన కారులో డబ్బును తీసుకొని వెళ్తున్నాడు.ఎన్నికల నియమావళి భాగంగా గరిడేపల్లి పోలీసులు పోలీస్ స్టేషన్ ఎదురుగా వాహనాలు తనిఖీ చేయగా కారులో 1'06900 రూపాయలు పట్టుబడ్డాయి. ఆ డబ్బును ఎన్నికల అధికారులకు అందినట్లు ఎస్ ఐ తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ తోనే అభివృద్ధి సాధ్యం

- బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు
- ప్రతి పేదవాడి గుండెల్లో హస్తం గుర్తు నిలిచిపోతుంది
- డాక్టర్ చందా సంతోష్ కుమార్



**కరకగూడెం, విశాల భారతి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కరకగూడెం మండలం, గాంధీనగర్ గ్రామానికి చెందిన 30 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ ఆధ్వర్యంలో,టీపీసీసీ సభ్యులు, పినపాక నియోజకవర్గ కన్వీనర్ డాక్టర్ చందా సంతోష్ కుమార్ సమక్షంలో గురువారం నాడు బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. డాక్టర్ చందా సంతోష్ కుమార్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. పినపాక నియోజకవర్గ గడ్డమీద కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని,రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. దొంగ హామీలతో,మాయ మాటలు చెప్పి ప్రజలను మోసం చేసి సీఎం కేసిఆర్ గద్దెక్కారనీ అన్నారు. బిఆర్ఎస్ పార్టీ అవినీతి పాలన నచ్చక కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన గ్యారంటీలకు, డిక్లరేషన్లకు ఆకర్షితులై,కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని తెలుసుకొని ఈరోజు కార్యకర్తలు, మహిళలు,యువకులు పెద్ద ఎత్తున పార్టీలో చేరారన్నారు. అదేవిధంగా తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ ప్రకటించినటువంటి 6 గ్యారంటీలను, మహాలక్ష్మి స్కీం, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, యువ వికాసం, చేయూత. మరియు రైతు డిక్లరేషన్, యూత్ డిక్లరేషన్, ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ లలో ప్రవేశపెట్టిన పథకాలను క్లుప్తంగా వివరించారు. కాంగ్రెస్ పార్టీతోనే పేద బడుగు బలహీన వర్గాల ప్రజల న్యాయం జరుగుతుందని, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఎంతోమంది కోసం సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారనీ అన్నారు. ప్రతి పేదవాడి గుండెల్లో హస్తం గుర్తు నిలిచిపోయిందని, దానిని తుడిచి పెట్టడం ఎవరికి సాధ్యం కాదని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన ప్రతి ఒక్క హామీ నెరవేరుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గ యూత్ జనరల్ సెక్రెటరీ మిట్టపల్లి నితిన్ , కరకగూడెం మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగ బండి వెంకటేశ్వర్లు , మండల కార్యదర్శి చందా నాగేశ్వరరావు ,మణుగూరు మండల మైనారిటీ నాయకులు లతీఫ్ బీసీ సెల్ అధ్యక్షులు సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బోడా రమేష్, మండల నాయకులు కోర గట్ల విశ్వనాథం , గోగు కిరణ్, వైనల నరేష్ ,మన్నే మధు , తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ లో చేరిన ముద్దం విక్రమ్ రెడ్డి

- రేవంత్ రెడ్డి సమక్షంలో చేరిక

**తొర్రూరు, విశాల భారతి:** తొర్రూరు మండలంలోని అమ్మాపురం ఎంపీటీసీ, ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముద్దం విక్రమ్ రెడ్డి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. హైదరాబాదులో టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సమక్షంలో విక్రమ్ రెడ్డి కాంగ్రెస్ లో చేరారు. మండలంలోని అమ్మాపురం గ్రామంలో స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచి ఎంపీటీసీగా గెలిచిన విక్రం రెడ్డి గత కొంతకాలంగా ఏ పార్టీ లో చేరకుండా ప్రజా సమస్యలపై పోరాటాలు చేశారు. కమ్యూనిస్టు ఉద్యమ శిఖరం, విక్రమ్ తండ్రి ముద్దం శ్రీనివాస్ రెడ్డి అకాలంగా మృతిచెందగా ఆయన పేరిట ఎమ్మెస్సార్ ట్రస్ట్ ఏర్పాటు చేసి పేదలకు అండగా నిలిచారు. తండ్రి స్ఫూర్తితో రాజకీయాల్లోకి వచ్చిన విక్రం రెడ్డి పేద ప్రజల పక్షాన అనేక సమస్యలపై పోరాడారు. ఇటీవల కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డితో భేటీ అయిన విక్రం రెడ్డి రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యమని నమ్మి ఆ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా విక్రం రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీతోనే పేదలకు న్యాయం జరుగుతుందని నమ్మి ప్రజాసేవ కోసం పార్టీలో చేరినట్లు తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, కాంగ్రెస్ నియోజకవర్గ నాయకురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి గెలుపు కోసం అంకితభావంతో కృషి చేస్తానని తెలిపారు. కాంగ్రెస్ హయాంలోనే తొర్రూరు మండలం అన్ని విధాల అభివృద్ధి చెందిందని గుర్తు చేశారు.విక్రం రెడ్డి తో పాటు తొర్రూరు మున్సిపాలిటీ 8వ వార్డు కౌన్సిలర్ నరుకుటి గజానంద్ సైతం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సోమరాజ శేఖర్, సీనియర్ నాయకులు కందాడి అచ్చిరెడ్డి, కందాడి అశోక్ రెడ్డి , నాయకులు రాంబాబు, మిత్తింటి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ నియోజకవర్గ సమ్మేళనం

- రాబోవు ఎన్నికలలో విజయ డంఖా మోగించాలి
- కేంద్ర మంత్రివర్యులు బిల్ వర్మ



**మణుగూరు, విశాల భారతి :** భారతీయ జనతా పార్టీ మోర్చాల నియోజకవర్గ సమ్మేళనం గురువారం నాడు మణుగూరులో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రివర్యులు బిల్ వర్మ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిఎల్ వర్మ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. అదేవిధంగా ఈ ఎన్నికలలో ప్రతి గడపగడపకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపడుతున్న సంక్షేమ పథకాలు తీసుకు వెళ్లాలని రాబోవు ఎన్నికలలో విజయ డంఖా మోగించి గోల్కొండ కోటపై కాషాయ జెండా ఎగరవేయాలని ప్రతీ కార్యకర్త ఒక సైనికుడిగా పనిచేయాలని అన్నారు. అదేవిధంగా నరేంద్ర మోడీ ప్రవేశపెడుతున్న ప్రతి పథకాన్ని పేద ప్రజలను భాగస్వామ్యం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఉమారాణి.జిల్లా ఇన్చార్జ్ రంగరాజు రుక్మా రావు పార్లమెంటు ప్రబారి నూకల వెంకటనారాయణ రెడ్డి. పార్లమెంట్ కన్వీనర్ ముసుకు శ్రీనివాసరెడ్డి, పినపాక నియోజకవర్గం పున్నం బిక్షపతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంపన సీతారామరాజు, రాష్ట్ర ఎస్టీ నియోజకవర్గాల సమన్వయ కమిటీ సభ్యులు జిల్లా ఉపాధ్యక్షులు జాడి దేవేంద్ర వరప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి బుక్య సీతారాం నాయక్, రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ భూక్య బాలు నాయక్, బిజెపి పట్టణ అధ్యక్షుడు లింగంపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబానికి ఆర్థిక చేయూత

**జఫర్ గడ్, విశాల భారతి :** జనగామ జిల్లా జఫర్ గడ్ మండలంలోని తిడుగు గ్రామానికి చెందిన తాటికాయల బాబు ఇటీవల ఆనారోగ్యంతో మృతి చెందారు.ఈ విషయం తెలుసుకున్న సాంఘిక సంక్షేమ గురుకుల స్టేషన్ ఘనపూర్ లో చదువుకున్న చిన్న నాటి విద్యార్థులు 2004 05 పదవ తరగతి మిత్రులందరూ కలిసి అతని కుటుంబానికి రూ.63 వేలను అతని కుమారుడు భవిష్యత్ లో ఉన్నత చదువుల కోసం ఫిక్స్ డిపాజిట్ చేయటం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వంశీ,సుధాకర్ రాజబాబు,కుమారస్వామి, రంజిత్,సునీల్, పదవ తరగతి మిత్ర బృందం తదితరులు పాల్గొన్నారు.



# ఎమిలీ స్కూల్లో ఘనంగా బతుకమ్మ వేడుకలు

**అశ్వాపురం, విశాల భారతి :** అశ్వాపురం మండలంలోని ఎమిలి పబ్లిక్ స్కూల్లో పాఠశాల కరస్పాండెంట్ ములకలపల్లి గోపీనాథ్ ఆధ్వర్యంలో గురువారం నాడు ఘనంగా బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గోపీనాథ్ విద్యార్థులతో మాట్లాడుతూ బతుకమ్మ పండుగ విశిష్టతను విద్యార్థులకు వివరించారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బతుకమ్మ పండుగను తెలంగాణ ఆడపడుచులు ప్రత్యేకించి నిర్వహిస్తారని బతుకమ్మ అంటేనే తెలంగాణ ఆడబిడ్డ అని గుర్తుకు వచ్చే విధంగా ఈ వేడుకలను ప్రతి ఒక్క చోట నిర్వహిస్తారని అన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర పండుగగా బతుకమ్మను నిర్వహించుకోవడం చాలా సంతోషకరమైన విషయమని ఈ బతుకమ్మ చేసే రోజు ఎంగిలిపువ్వు బతుకమ్మ మొదలు సద్దుల బతుకమ్మ వరకు ఈ 9రోజులు ఘనంగా పండుగ నిర్వహించుకోవాలని, అదేవిధంగా దసరా పండుగను కూడా సంతోషకరంగా జరుపుకోవాలని తెలియజేస్తూ ప్రతి ఒక్క విద్యార్థినీ విద్యార్థికి ఉపాధ్యాయురాలకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పాఠశాలలోని విద్యార్థులు రకరకాల పూలతో బతుకమ్మలను పేర్చి విద్యార్థులు, ఉపాధ్యాయురాలు, ఆటపాటలతో బతుకమ్మలను ఘనంగా నిర్వహించి గంగమ్మ ఒడిలోకి చేర్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు విద్యార్థులు, విద్యార్థిని తదితరులు పాల్గొన్నారు.



# బతుకమ్మ తెలంగాణ సంస్కృతికి ప్రతీక

**గరిడేపల్లి, విశాల భారతి:** బతుకమ్మ తెలంగాణ సంస్కృతి కి ప్రతీక అని రేవరెంట్ ఫాదర్ జొనేష్ అన్నారు.గురువారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామంలో గల సెయింట్ జోసెఫ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో జరిగిన బతుకమ్మ ఉత్సవాలకి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో ప్రతి ఆడపడుచు సంతోషంగా జరుపుకునే పండుగలలో ఇది ఒకటని అన్నారు. ఈ బతుకమ్మ పండుగ ను రోజుకొక్క తీరుగా ఒక్కొక్క పేరుతో తొమ్మిది రోజుల పాటు జరుపుకుంటారని అన్నారు. బతుకమ్మ పండుగ ఈనాటిది కాదని గత 1000 సంవత్సరాల చరిత్ర కలదని అన్నారు. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను విద్యార్థులకు తెలియజేయాలనే ఉద్దేశ్యంతో ప్రతి పండుగను పాఠశాలలో జరుపుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవరెంట్ ఫాదర్ జోస్, ఫాదర్స్ సెబాస్టియన్, అరుణ్, స్లీవరాజు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ అనూష, సిస్టర్స్ జైమోల్, సుజిత, అరుణ, వీరస్వామి, ఉపేంద్ర చారీ, జరీనా,జ్యోతి,మమత, కిరణ్, ఎం.నాగరాజు, జి.నాగరాజు, మౌనిక, స్వాతి,లక్ష్మి, శివ , విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.




# నగదును సీజ్ చేసిన పోలీసులు

**నల్లగొండ , విశాలభారతి:** నార్కట్ పల్లి సర్కిల్ పరిధిలోని చిట్యాల పట్టణం జాతీయ రహదారి 65 పై రైల్వే స్టేషన్ రోడ్డు వద్ద ఏర్పాటుచేసిన చెక్ పోస్ట్ వద్ద వాహనాల తనిఖీల్లో బాగంగా TS10UD0779 నెంబర్ గల ఆర్టీసీ బస్సులో ఎలాంటి ధ్రువపత్రాలు లేకుండా విజయనగరం జిల్లా సాలూరు గ్రామానికి చెందిన బద్దుల నరసింహనాయుడు అనే వ్యక్తి రూ.1లక్ష 53వేల రూపాయలని తీసుకెళ్తుండగా పట్టుకోవడం జరిగింది. నగదును పోలీస్ స్టేషన్ కు తరలించి సీజ్ చేయడం జరిగిందని ఎస్సై ఇరుగు రవికుమార్ తెలిపారు. సరైన ధ్రువపత్రాలు లేకుండా నగదును తీసుకెళ్తే సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు.

**నార్కట్ పల్లి లో..**

నార్కట్పల్లి పట్టణంలోని నల్లగొండ ఎక్స్ రోడ్ వద్ద పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా ఇద్దరు వ్యక్తుల నుండి ఎలాంటి ధ్రువ పత్రాలు లేకుండా తీసుకెళ్తున్న 7లక్షల 30వేల రూపాయలను సీజ్ చేయడం జరిగిందని ఎస్ఐ సైదాబాబు తెలిపారు. ఎన్నికల నిబంధనల ప్రకారం ఎవరైనా సరే రూ. 50వేల కంటే ఎక్కువ తీసుకెళ్లాలంటే సరైన ధ్రువపత్రాలు చూపించాలని లేదంటే నగదును సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు.



# ఎమ్మెల్యే గెలుపుకై కృషి చేయాలి

**చిట్యాల,విశాలభారతి:** చిట్యాల మండలంలోని పలు గ్రామాలలో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆదేశాలతో బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో వట్టిమర్తి, నేరడ, ఉరుమడ్ల, చిన్నకాపర్తి, బోయగుబ్బ గ్రామాలలో బూత్ కమిటీ, వార్డు కమిటీలకి ఇంచార్జులని ఎన్నిచేయడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ బూత్ కమిటి లు,వార్డు కమిటీ లు గ్రామం లోని ప్రజాప్రతినిధులను, నాయకులను కలుపుకొని వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యని అత్యధిక మెజార్టీ తో గెలిపించే విదంగా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కొలను వెంకటేష్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు ఆవుల ఐలయ్య, ప్రధాన కార్యదర్శి కల్లూరి మల్లారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ రుద్రారపు బిక్షం,మర్ల రాంరెడ్డి ,సుంకరి యాదగిరి, సర్పంచ్ లు కంచర్ల శ్రీనివాస్ రెడ్డి, బోయపల్లి వాణి శ్రీనివాస్, ఎంపీటీసీ లు పెద్దబోయిన సత్తయ్య,నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు

- పాఠశాలల్లో ఘనంగా బతుకమ్మ వేడుకలు
- ఆకట్టుకున్న చిన్నారుల బతుకమ్మ ఆటలు

**చిట్యాల,విశాలభారతి:** చిట్యాల పట్టణ పరిధిలోని పలు ప్రైవేట్ పాఠశాలల్లో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో బతుకమ్మ సంబరాల్లో భాగంగా పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు రంగు రంగుల దుస్తులు ధరించి ఆటపాటలతో అహ్లాదకరమైన వాతావరణంలో బతుకమ్మ సంబరాలలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ బొడ్డు యాదగిరి,డైరెక్టర్ కె శ్రీధర్ ఉపాధ్యాయులు మల్లేష్,జానకిరాములు,శేఖర్,మొయినుద్దున్,రాము,హుస్సేన్,సత్యం,వరద రాజన్,ఎల్లయ్య,సత్యవతి,పుష్పలత,లావణ్య,అరుణ,శివాని,బాలమణి,రాణి జ్యోతి,జ్యోతి,రజిత,నజీమా, రేఖా,మౌనిక,సౌమ్య,ప్రసన్న,రాధిక,దివ్య,సంధ్య,నేహా తదితరులు పాల్గొన్నారు.

**సేయింట్ మేరీ పాఠశాలలో..**

చిట్యాల పట్టణంలో సెయింట్ మేరీ పాఠశాలలో బతుకమ్మ సంబరాల్లో భాగంగా పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సంబరాలలో చిన్నారులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జమీరుద్దీన్, అలెగ్జాండర్, ఉపాధ్యాయులు జానకిరామ్ రెడ్డి యాదగిరి రెడ్డి, యాదగిరి రెడ్డి, పద్మ, నర్రా బిక్షం రెడ్డి స్వాతి తదితరులు పాల్గొన్నారు.

**ఆక్స్ఫర్డ్ పాఠశాలలో...**

చిట్యాల పట్టణంలోని ఆక్స్ఫర్డ్ విద్యాలయంలో బతుకమ్మ సంబరాలని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రంగురంగుల పూలతో కనువిందు చేసే బతుకమ్మలను తయారుచేశారు. సాంప్రదాయ బద్ధమైన దుస్తులను అలంకరించుకొని బతుకమ్మ పాటలను పాడుతూ కోలాటాలు వేస్తూ బతుకమ్మల చుట్టూ ఆటలు ఆడారు. బతుకమ్మ విశిష్టత గురించి ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కరెస్పాడెంట్ గడ్డం విశ్వనాథ్,ప్రిన్సిపల్ పెద్ది నరేందర్, ఉపాధ్యాయులు ఆనంద కుమార్, పెద్ది పద్మ, శమీ మున్నీసా బేగం, యాకారి యాదయ్య, బి కన్నయ్య, ఎస్ జ్యోతి, ధనలక్ష్మి , రమాదేవి, సుధారాణి, మౌనిక, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

**న్యూ లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో....**

చిట్యాల పట్టణంలో న్యూ లిటిల్ ఫ్లవర్ విద్యాలయంలో గురువారం నాడు బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటాయి. బతుకమ్మ సంబరాల్లో భాగంగా పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు రంగురంగుల పడి పడి సందడి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కె.వి ప్రకాష్, ఉపాధ్యాయులు ఉషా కుమారి,రామోజీ,వెంకన్న,పావని, శ్రీలక్ష్మి, సబిత, శాలిని, సుమలత, విజయలక్ష్మి, పారిజాత, రాజరాజేశ్వరి, అక్షర,ప్రేమలత,తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

- మాజీ ఎమ్మెల్యే వేముల
- కాంగ్రెస్ జెండాతోనే నియోజకవర్గ అభివృద్ధి
- ప్రతీ కార్యకర్త కుటుంబానికి అండగా నిలుస్తా
- కార్యకర్తల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే వేముల

**నకిరేకల్,విశాలభారతి:** కాంగ్రెస్ జెండానే నకిరేకల్ నియోజకవర్గ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతుందని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. గురువారం రోజు నకిరేకల్ పట్టణంలోని క్యాంపు కార్యాలయం లో పట్టణానికి చెందిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో నకిరేకల్ లో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయం అని కాంగ్రెస్ పార్టీ మెనీఫెస్టోలో ప్రవేశపెట్టిన మహలక్షీ, గృహ లక్ష్మి, రైతు భరోసా, చేయుత, ఇందిరమ్మ ఇండ్లు, యువ వికాసం ప్రజా సంక్షేమ పథకాలని ప్రజలోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. ప్రతీ కార్యకర్త కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తున్నదని భరోసా ఇచ్చారు. సమిష్టిగా అందరం కలిసి నకిరేకల్ గడ్డ పైన కాంగ్రెస్ జెండాను ఎగరేద్దామని అన్నారు. ప్రతి ఒక్క కార్యకర్త కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కోరారు.





# ప్రతిచోటా గణాంకాలు

ప్రొఫెసర్ జేఎస్ రావు

**పటాన్‌చెరువిశాలభారతి:** ప్రస్తుత ప్రపంచంలో గణాంకాల ప్రాధాన్యం బాగా పెరిగిపోయిందని, ఏ రంగంలో చూసిన గణాంకాల ఆవశ్యకత తప్పనిసరిగా మారిందని అమెరికాలోని శాంటా బార్బరాలోని కాలిఫోర్నియా విశ్వవిద్యాలయం స్టాటిస్టిక్స్, అప్లైడ్ ప్రాబబిలిటీ విభాగ విశిష్ట ఆచార్యుడు ప్రొఫెసర్ జే.ఎస్.రావు అన్నారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ లోని గణిత శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో 'గణాంకాలు కొన్ని విహారాలు' అనే అంశంపై గురువారం ఆయన ఆతిథ్య ఉపన్యాసం చేశారు. నేటి సమాజంలో అనువర్తిత గణాంకాలు విస్తృతంగా ఉన్నాయని గణాంక రంగంలో నిపుణుడెన ప్రొఫెసర్ రావు చెప్పారు. ప్రపంచాన్ని మార్చే పరిణామాలను కనుగొని అమలు చేయడానికి గణాంక నిపుణులు తెర వెనుక నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. డేటా మైనింగ్, బిజినెస్ అనలిటిక్స్, యాక్చురియల్, ఫైనాన్షియల్ మోడల్స్, వచనదృశ్య విశ్లేషణ (టెక్స్ట్ ఇమేజ్ అనాలిసిస్) వంటి వివిధ రంగాలకు గణాంకాల వినియోగం విస్తరించినట్టు ఆయన తెలిపారు. వాస్తవ ప్రపంచంలో గణాంకాల పాత్ర ఈ నిర్దిష్ట రంగాలకు మించినదని, ఇది విశ్వవ్యాప్తంగా ప్రభుత్వ కార్యకూపాలలో కీలక భూమిక పోషిస్తోందన్నారు. ముఖ్యంగా ప్రజా భద్రత, ఆరోగ్య సంరక్షణ మెరుగుదల, వివిధ విభాగాలలో జ్ఞాన పురోగతికి దోహదం చేస్తుందని చెప్పారు. ఏదైనా ముఖ్యమైన రంగంలో పరిశోధకులకు గణాంక మద్దతు ప్రాముఖ్యతను ప్రొఫెసర్ జేఎస్ రావు నొక్కిచెప్పారు. నేటి డేటా ఆధారిత ప్రపంచంలో, గణాంకాలను అన్వయించడమనేది సమాజంలోని ప్రతి అంశాన్ని స్పృశించే నిత్య వాస్తవికతగా పేర్కొన్నారు. గణాంకాల రంగం శతాబ్దాలుగా ఉన్నప్పటికీ, ఆధునిక గణాంకవేత్తల వినూత్న పరిష్కార విధానాల కారణంగా ఇటీవలి సంవత్సరాలలో దాని ప్రభావం గణనీయంగా విస్తరించినట్టు డాక్టర్ రావు చెప్పారు. కాగా, అతిథిని గణిత శాస్త్ర విభాగం ప్రొఫెసర్ బీ.ఎం.నాయుడు స్వాగతించి, ఆయన నైపుణ్యాలను పంచుకునేందుకు గీతం విచ్చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ డి.మల్లికార్జునరెడ్డి వందన సమర్పణతో ఈ కార్యక్రమం ముగిసింది.



# భారీగా నగదు మద్యం పట్టివేత

- రూ.8లక్షల 41వేలు, 74లీటర్ల మద్యం సీజ్
- 49మందిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

**యాదాద్రి భువనగిరి,విశాలభారతి:** యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో భారీగా నగదు మద్యాన్ని సీజ్ చేయడం జరిగింది. జిల్లా వ్యాప్తంగా వివిధ చెక్ పోస్టుల్లో ఎన్నికల నియమావళి ప్రకారం వాహనాలు తనిఖీల్లో భాగంగా ఎలాంటి ధ్రువపత్రాలు లేకుండా తరలిస్తున్న మొత్తం రూ.8లక్షల 41వేల రూపాయలను సీజ్ చేయడం జరిగిందని ,అలాగే అక్రమంగా తరలిస్తున్న 74లీటర్ల మద్యాన్ని సీజ్ చేయడం జరిగిందని ఇందులో భాగంగా మొత్తం 49 మందిని అదుపులోకి తీసుకోవడం జరిగిందని జిల్లా డీసీపీ రాజేష్ చంద్ర ఐపిఎస్ తెలిపారు. ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ ఎన్నికల నిబంధనల ప్రకారం రూ.50వేల కంటే ఎక్కువ నగదును సరైన ధ్రువపత్రాలు లేకుండా తరలిస్తే సీజ్ చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అలాగే మద్యాన్ని తరలిస్తే కేసులు నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. మొత్తం జిల్లా వ్యాప్తంగా చెక్ పోస్ట్ ల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటుచేసి తనిఖీలు చేయడం జరుగుతుందని ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.





# రామచంద్రాపురంలో 21న బతుకమ్మ

23న దసరా పండుగ, రావణ దహనం

**పటాన్ చెరువిశాలభారతి :** రామచంద్రాపురంలో బతుకమ్మ, దసరా పండుగ తేదీలను ఖరారు చేశారు. కార్పొరేటర్ పుష్ప నగేష్ అధ్యక్షతన గురువారం మందుములలో ఉన్న శ్రీశ్రీశ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో అన్ని కులస్థులు, పుర ప్రముఖులు, నాయకులు, ఆలయ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ నెల 21న బతుకమ్మ, 23న దసరా పండుగ నిర్వహించేందుకు నిర్ణయం తీసుకున్నారు. ఆలయ పంతులు బాలకృష్ణ పాల్గొన్నారు. 21న సాయంత్రం 5:00 గంటలకు బతుకమ్మ, దసరా పండుగ, సాయంత్రం 5:15 నిమిషాలకు జమ్మి పూజ, సాయంత్రం 6:30 గంటలకు రామచంద్రపురం సండే మార్కెట్ లో రావణదహనకాండ నిర్వహించేందుకు అందరి సమక్షంలో నిర్ణయించినట్లు కార్పొరేటర్ పుష్ప నగేష్ తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు లక్ష్మణ్, టౌన్ ప్రెసిడెంట్ ఆలూరి గోవింద్, సర్కిల్ ప్రెసిడెంట్ పరమేష్, కారికే సత్యనారాయణ, శ్రీనివాస్ గౌడ్, సోను గౌడ్, మావీన్ గౌడ్, బేకు యాదయ్య, కరికే యాదయ్య కురుమ, నర్సింహా రెడ్డి, మహేందర్ రెడ్డి, ఐలేష్ యాదవ్, ఎల్వర్తి మల్లేష్, మంగలి కుమార్, చాకలి నర్సింహా, గడ్డం కుమార్, రవి, సీఎం మల్లేష్, పెరిగి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# మేడిపల్లిలో నకిలీ పోలీస్ అవతారం ఎత్తిన వ్యక్తి అరెస్టు..



మేడిపల్లి,విశాలభారతి: మేడిపల్లి పీఎస్ పరిధిలో నకిలీ పోలీస్ అవతారమెత్తి డబ్బులు డిమాండ్ చేసిన వ్యక్తిని అరెస్టు చేశారు. మారుడి మధుసూదన్ రెడ్డి అనే వ్యక్తి నకిలీ పోలీసు అవతారం ఎత్తి స్పా సెంటర్ యజమాని వద్ద డబ్బులు డిమాండ్ చేయడంతో మల్కాజిగిరి ఎస్ఓటీ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుని వద్ద ఉన్న ఎయిర్ పిస్తోల్ను స్వాధీనం చేసుకొని మేడిపల్లి పోలీసులకు అప్పగించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# డిప్యూటీ కలెక్టర్ ను కలిసిన కుందారం..

అధికారిని మర్యాదపూర్వకంగా కలిసిన విశ్వబ్రాహ్మణ సంఘం ప్రతినిధులు...

**ముషీరాబాద్,విశాల భారతి:** తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల నేపథ్యంలో పెద్దపల్లి నుండి హైదరాబాద్ జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయం కు డిప్యూటీ కలెక్టర్ లక్ష్మీనారాయణ (ఐఏఎస్) బదిలీపై వచ్చి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి నేతృతంలో బీసీ సంఘాల నాయకులు జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయం కు వెళ్లి డిప్యూటీ కలెక్టర్ లక్ష్మీనారాయణ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిని ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గణేశ్ చారి మాట్లాడుతూ హైదరాబాద్ లోని విశ్వబ్రాహ్మణుల సమస్యలు బాగోగులు తెలుసుకొని రాబోయే రోజుల్లో అన్ని విధాలుగా వారికి అండగా ఉంటూ ఆదుకుంటానని హామీ ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. ఎంత ఉన్నత స్థాయిలో ఉన్నా జాతి కోసం విశ్వబ్రాహ్మణుల అభివృద్ధి కోసం పాటుపడడం గొప్ప విషయమని కొనియాడారు. కలిసిన వారిలో సంఘం ప్రధాన కార్యదర్శి రాల బండి విష్ణు చారి, కొల్లూరు శ్రీనివాస్, రమేష్, బ్రహ్మయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





# అక్రమంగా డబ్బులు, మద్యం తరలించకుండా నిఘా ఉంచాలి

మేడ్చల్, విశాలభారతి: తెలంగాణ రాష్ట్ర శాసన సభ ఎన్నికల నేపథ్యంలో మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా అక్రమంగా డబ్బులు, మద్యం తరలించకుండా పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్లు విజయేందర్రెడ్డి, అభిషేక్ అగస్త్య అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా రెవెన్యూ అధికారిణి హరిప్రియ, డీసీపీ జానకీ, తో కలిసి జిల్లాలోని ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల నోడల్ అధికారులు, ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, ఎక్సైజ్ శాఖ పోలీసు శాఖ, లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున 50 వేల రూపాయల కంటే ఎక్కువ డబ్బులు తీసుకెళ్లరాదని ఒకవేళ తీసుకువెలితే సరైన ధ్రువపత్రాలు కలిగి ఉండాలని లేని పక్షంలో నగదును సీజ్ చేయడం జరుగుతుందని అన్నారు. ఎన్నికల కమిషన్ సూచనలు తప్పకుండా పాటించాల్సిన బాధ్యత ఉందని దీనిని దృష్టిలో ఉంచుకొని విధులు నిర్వహించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా పెద్ద మొత్తంలో డబ్బలు తీసుకెళ్ళడం కానీ, మద్యం తరలించడం కానీ చేయకుండా పటిష్ట బందోబస్తు, నిఘా ఏర్పాటు చేయాల్సిందిగా సూచించారు.

ఈ విషయంలో డబ్బులకు సంబంధించి నిబంధనల మేరకు తీసుకెళ్ళాలని అలా కాకుండా అతిక్రమించినట్లయితే వాటిని సీజ్ చేయాలని అందుకు సరైన ఆధారాలు ఉన్నట్లయితే తిరిగి వారికి అప్పగించాలన్నారు. ప్రజలు కూడా పెద్ద మొత్తంలో డబ్బులు తీసుకెళ్ళరాదని సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు విజయేందర్రెడ్డి, అభిషేక్ అగస్త్య కోరారు. అలాగే అక్రమంగా మద్యం తరలించే వారిపై చర్యలు తీసుకోవాలని అందుకు సంబంధించి ఏమైనా ఆధారాలు ఉంటేనే వదిలిపెట్టాలని లేనట్లయితే వాహనాలు, మద్యం సీజ్ చేయాల్సిందిగా ఆదేశించారు. ఎన్నికల కమిషన్ సూచించిన విధంగా ప్రతి ఒక్కరూ బాధ్యతతో పని చేసి ప్రశాంత వాతావరణంలో జిల్లాలో ఎన్నికలు జరిగేలా సమన్వయంతో పని చేయాలని సమావేశంలో కోరారు. ఈ సమావేశంలో జిల్లాలోని నోడల్ అధికారులు, రిటర్నింగ్ అధికారులు, పోలీసు శాఖ, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖల అధికారులు, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా బతుకమ్మ వేడుకలు

శ్రీనిధి గ్లోబల్ స్కూల్ లో అడి పాడిన విద్యార్థులు, ఉపాధ్యాయులు

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** కొండాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీనిధి గ్లోబల్ స్కూల్ ఆధ్వర్యంలో దసరా పండుగను పురస్కరించుకొని గురువారం ఘనంగా బతుమ్మ వేడుకలు నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా స్కూల్ రంగు రంగుల, పూలతో బతుకమ్మను పేర్చి ఉత్సహంగా సంప్రదాయ వస్త్రాలతో విద్యార్థులు, ఉపాధ్యాయులు, కలిసి పాటలు పాడి బతుకమ్మ సంబరాలను సంతోషంగా జరుపుకున్నారు.



# అక్టోబర్ 16న 'సైంధవ్' టీజర్

విక్టరీ వెంకటేష్ హీరోగా హిట్ వెర్స్ ఫేమ్ శైలేష్ కొలను దర్శకత్వంలో రూపొందుతున్న పాన్ ఇండియా మూవీ 'సైంధవ్' ఇటీవల మేకర్స్ అనౌన్స్ చేసినట్లుగా జనవరి 13న సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకు రానుంది. నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై వెంకట్ బోయనపల్లి నిర్మిస్తున్న ఈ చిత్రం షూటింగ్ పార్ట్ పూర్తి చేసుకుని పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుపుకుంటోంది. ఈ చిత్రం టీజర్‌ను అక్టోబర్ 16న విడుదల చేయనున్నట్లు మేకర్స్ అనౌన్స్ చేశారు. నవాజుద్దీన్ సిద్ధిఖీ, ఆర్య, శ్రద్ధా శ్రీనాథ్, రుహాని శర్మ, ఆండ్రియా జెరెమియా, బేబీ సారా, జయప్రకాష్‌లతో కూడిన భారీ తారాగణంతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఈ చిత్రం కోసం ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. గతంలో విడుదలైన చిత్రం గ్లింప్స్ అన్ని ప్రధాన పాత్రలను పరిచయం చేసింది. టీజర్ ప్రేక్షకులకు 'సైంధవ్' వరల్డ్ గురించి ఇన్‌సైట్ ఇవ్వనుంది.

# 15న 'హాయ్ నాన్న' టీజర్

నేచురల్ స్టార్ నాని యూనిక్, హోల్సమ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'హాయ్ నాన్నా' తో ప్రేక్షకులని అలరించబోతున్నారు. ఈ పాన్ ఇండియా చిత్రం గ్లింప్స్ కు దేశ వ్యాప్తంగా అద్భుతమైన స్పందన వచ్చింది. మొదటి రెండు పాటలు చార్ట్ బస్టర్స్ గా నిలిచాయి. మేకర్స్ ఇప్పుడు ఈ సినిమా టీజర్‌కి సంబంధించిన అప్‌డేట్‌తో వచ్చారు. 'హాయ్ నాన్నా' టీజర్ అక్టోబర్ 15న విడుదల కానుంది. టీజర్ పోస్టర్ లీడ్ పెయిర్ నాని, మృణాల్ ఠాకూర్ డ్రీమ్ కెమిస్ట్రీని చూపిస్తుంది. ఈ చిత్రానికి సంబంధించిన కోర్ పాయింట్‌ను టీమ్ ఇంకా వెల్లడించకపోవడంతో, సినీ ప్రేక్షకులు టీజర్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. టీజర్ తో స్టొరీ లైన్ గురించి కొంత స్పష్టత ఇస్తుందని భావిస్తున్నారు. శౌర్యువ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో మృణాల్ ఠాకూర్ కథానాయికగా నటిస్తుండగా, బేబీ కియారా ఖన్నా నాని కుమార్తెగా కనిపించనుంది. వైర ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై మోహన్ చెరుకూరి (సివిఎం), డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల భారీ ఎత్తున ఈ చిత్రాన్ని నిర్మించారు.



# తమన్నా చిన్నప్పటి వీడియో వైరల్

మిల్కీ బ్యూటీ తమన్నా తెలుగు ప్రేక్షకులకు 2005 సంవత్సరంలో 'శ్రీ' అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెల్సిందే. అంతకు ముందే హిందీ సినిమా చాంద్ సా రోషన్ చెహ్రా లో నటించింది. తమన్నా మొదటి సారి కెమెరా ముందుకు వచ్చిన సమయంలో వయసు కేవలం 13 ఏళ్లు మాత్రమే. చాలా చిన్న వయసులోనే మిల్కీ బ్యూటీ సినీ రంగ ప్రవేశం చేసింది. తాజాగా తమన్నా తన మొదటి హిందీ సినిమా చాంద్ సా రోషన్ గురించి మాట్లాడుతున్న వీడియో ఒకటి బయటకు వచ్చింది. తాను ఇంకా స్కూల్ లో ఉన్నాను. త్వరలోనే పదో తరగతి పరీక్షలు చేయబోతున్నట్లుగా ఈ వీడియో లో తమన్నా మాట్లాడటం జరిగింది. ఇప్పుడు ఎలా ఉందో తమన్నా తన 13వ ఏట కూడా అలాగే ఉందని ఈ వీడియోకి ఫ్యాన్స్ తెగ కామెంట్స్ చేస్తున్నారు. తమన్నా 13వ ఏట ఉండగా మొదటి సినిమాకు సైన్ చేసింది. అయితే ఆ సినిమా కాస్త ఆలస్యం అవ్వడంతో 15వ ఏట ప్రేక్షకులకు పరిచయం అయినట్లుగా తెలుస్తోంది. నా వయసు కేవలం పదమూడున్నర ఏళ్లు మాత్రమే అంటూ తమన్నా చేసిన వ్యాఖ్యలు అందరికి ఆశ్చర్యానికి గురి చేస్తున్నాయి. ఉత్తరాది ముద్దుగుమ్మలు చిన్న వయసులోనే కాస్త పెద్దగా కనిపిస్తారు అనే అభిప్రాయం ఉంది. తమన్నా యొక్క ఈ వీడియో చూసిన తర్వాత ఆ మాట నిజమే అన్నట్టు అనిపిస్తుంది అంటూ నెటిజన్స్ కూడా అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మిల్కీ బ్యూటీ ఇండస్ట్రీలో అడుగు పెట్టి దాదాపుగా రెండు దశాబ్దాలు అవ్వబోతుంది. ఇప్పటికి కూడా స్టార్స్ కి సూపర్ స్టార్స్ కి జోడీగా సినిమాల్లో నటిస్తూ కెరీర్ పరంగా దూసుకు పోతుంది. ఇటీవల రజినీకాంత్ జైలర్ సినిమా లో తమన్నా కీలక పాత్రలో నటించింది. ఇక మెగాస్టార్ చిరంజీవి సినిమా భోళా శంకర్ లో హీరోయిన్ గా నటించిన విషయం తెల్సిందే. మొత్తానికి తమన్నా బిజీ బిజీగా గా ఇంకా కొనసాగుతూనే ఉంది. చిన్న వయసులో ఎంట్రీ ఇచ్చినా కూడా తమన్నా కి మంచి అవకాశాలు లభించి పదేళ్ల సినీ కెరీర్ ను కొనసాగించింది. తెలుగు తో పాటు తమిళం, హిందీ, కన్నడ భాషల్లో మిల్కీ బ్యూటీ తమన్నా అభిమానులను సొంతం చేసుకునే విధంగా సినిమాలు చేసింది.



# 'టైగర్ నాగేశ్వరరావు' థర్డ్ సింగిల్

మాస్ మహారాజా రవితేజ తన తొలి పాన్ ఇండియా చిత్రం టైగర్ నాగేశ్వరరావుతో దేశవ్యాప్తంగా ప్రేక్షకులను అలరించడానికి సిద్ధంగా వున్నారు. వంశీ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని పాన్ ఇండియా బ్లాక్‌బస్టర్స్ ది కాశ్మీర్ ఫైల్స్, కార్తికేయ 2ని అందించిన అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ అభిషేక్ అగర్వాల్ ప్రతిష్టాత్మకంగా భారీ స్థాయిలో నిర్మించారు. ఇటీవలే విడుదలైె ట్రైలర్ కు నేషనల్ వైడ్ గా టెర్రిఫిక్ రెస్పాన్స్ వచ్చింది. జివి ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రంలోని రెండు పాటలు చార్ట్ బస్టర్స్ హిట్స్ గా అలరిస్తున్నాయి. ఈ రోజు మేకర్స్ థర్డ్ సింగిల్ 'ఇచ్చేసుకుంటాలే' పాటని విడుదల చేశారు. బ్యూటీఫుల్ రొమాంటిక్ మెలోడీగా ఈ పాటని కంపోజ్ చేశారు జీవి ప్రకాష్. భాస్కరభట్ల రవికుమార్ అందించిన సాహిత్యం.. హీరోయిన్ మనసులోని ప్రేమని చాలా అందంగా ఆవిష్కరించింది. సింధూరి మెస్మరైజ్ వాయిస్ తో ఆకట్టుకున్నారు. ఈ పాటలో రవితేజ, గాయత్రి భరద్వాజ్ ల కెమిస్ట్రీ వండర్ ఫుల్ గా వుంది. విజువల్స్ ఎక్స్ ట్రార్డినరీ గా వున్నాయి.



# 'కన్నప్ప'లో కన్నడ సూపర్ స్టార్ శివ రాజ్ కుమార్



డైనమిక్ స్టార్ విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్ కన్నప్ప రోజురోజుకూ స్థాయిని పెంచుకుంటూపోతోంది. కన్నప్ప నుంచి వస్తోన్న అప్డేట్లతో పాన్ ఇండియా వైడ్‌గా ట్రెండ్ అవుతోంది. కన్నప్ప చిత్రం మీద ఇప్పుడు దేశవ్యాప్తంగా దృష్టి పడింది. రెబల్ స్టార్ ప్రభాస్, మలయాళం సూపర్ స్టార్ మోహన్ లాల్ కన్నప్ప సినిమాలో భాగస్వామి అయ్యారు. ముఖ్యపాత్రలను పోషిస్తున్నారు. తాజాగా కన్నడ సూపర్ స్టార్ శివ రాజ్‌కుమార్ 'కన్నప్ప' జర్నీలోకి వచ్చారు. మరో ముఖ్య పాత్రలో శివ రాజ్‌కుమార్ కనిపించబోతోన్నారు. ఈ మేరకు త్వరలోనే అధికారిక ప్రకటన రాబోతోంది. అంతకంటే ముందే ఈ వార్తలపై మంచు విష్ణు స్పందిస్తూ.. హరహర మహదేవ్ అంటూ ట్వీట్ వేశారు. ఇలా ప్రతీ ఇండస్ట్రీలోని సూపర్ స్టార్ కన్నప్పలో భాగస్వామి అవుతుండటంతో అందరి ఫోకస్ ఈ మూవీపైనే ఉంది. బుల్లితెరపై మహాభారతం సీరియల్‌ను తీసిన ముఖేష్ కుమార్ సింగ్ ఈ కన్నప్ప చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. శివ భక్తుడైన కన్నప్ప కథను ఆధారంగా తీసుకుని చేస్తున్న ఈ మూవీలో కన్నప్పగా మంచు విష్ణు కనిపించబోతోన్నారు. అవా ఎంటర్టైన్మెంట్స్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ మూవీకి పరుచూరి గోపాలకృష్ణ, బుర్రా సాయి మాధవ్, తోట ప్రసాద్ వంటి వారు రచనా సహకారం చేశారు.


# స్టార్ హీరోతో రెజీనా రొమాన్స్



చెన్నై సోయగం రెజీనా టాలీవుడ్..కోలీవుడ్ జర్నీ గురించి చెప్పాల్సిన పనిలేదు. నటిగా ఎప్పుడూ బిజీగానే ఉంది. కానీ తాను అనుకున్న పాత్రలతో మాత్రం కాదు. స్టార్ హీరోలతో పనిచేయాలని ఎంట్రీ ఇచ్చినా అమ్మడికి ఆరకమైన అవకాశాలు ఇప్పటికీ రాలేదు. టైర్ 3 హీరోలతో పనిచేసింది. చివరికి లేడీ ఓరియేం టెడ్ సినిమాలు సైతం చేసింది. కానీ ఏ దశలోనే ఒక్క స్టార్ హీరో తో కూడా కలిసి పనిచేసే అవకాశం రాలేదు. మెగాస్టార్ చిరంజీవి సినిమాలో మాత్రం ఓ ఐటం పాటలో నటించే అవకాశం వచ్చింది. ఆ తర్వాత ఆ రకంగానూ బిజీ కాలేదు. మరే స్టార్ హీరో మళ్లీ ఆ తరహా అవకాశం కల్పించలేదు. అందం..అభినయం అన్ని ఉన్నా! అమ్మడి జర్నీ మాత్రం ఆశించిన విధంగా సాగలేదు. అయితే ఇప్పటివరకూ ఒక లెక్క...ఇక నుంచి మరో లెక్క! అంటోంది. అవును తాజాగా రెజీనాకి ఏకంగా తల అజిత్ సరసన నటించే అవకాశం వరించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం అజిత్ కథానాయకుడిగా `విదా మయూర్చి` అనే యాక్షన్ థ్రిల్లర్ తెరకెక్కుతోంది. మగిజ్ తిరుమనేని దర్శకత్వంలో లైకా ప్రొడక్షన్స్ భారీ బడ్జెట్ తో నిర్మిస్తుంది. ఇందులో మెయిన్ లీడ్ త్రిష పోషిస్తుంది. తాజాగా సినిమా లో రెండవ హీరోయిన్ కి ఛాన్స్ ఉండటంతో ఆ అవకాశం రెజీనాకి దక్కించుకున్నట్లు సమాచారం. ప్రస్తుతం అజర్ బైజాన్ లో షూటింగ్ జరుతుంది. ఇందులో ప్రధాన తారాగణమంతా పాల్గొంటుంది. ఈ నేపథ్యంలో రెజీనా ఎంపికైందన్న వార్త మీడియాలో హాట్ టాపిక్ గా మారింది. ఈ విషయం అధికారికంగా ధృవీకరించాల్సి ఉంది. ఇదే నిజమైతే రెజీనా కెరీర్ కొత్త టర్నింగ్ తీసుకోవడం ఖాయం. ఇప్పటి వరకూ తాను ఎలాంటి కెరీర్ కోసం చూసింది ఆ రకమైన జీవితం మొదలైటన్లే. ఏ నటికైనా నిరూపించుకునే ఓ పెద్ద అవకాశం కావాలి. చిన్న సినిమాలు ఎన్ని చేసినా ప్రయోజనం ఉండదు. పెద్ద సినిమా ఒకటిచేసి హిట్ అందుకున్నా.... అవకాశాలు వరుసలో నిలుస్తాయి.

# చరిత్ర సృష్టించనున్న 'టైగర్ 3'

ఇప్పటి వరకు క్రికెట్ వరల్డ్ కప్ హిస్టరీతో అసోసియేషన్ అయిన బిగ్గెస్ట్ మూవీ నిర్మాణ సంస్థగా యష్ రాజ్ ఫిలిమ్స్ చరిత్ర సృష్టించనుంది. వరల్డ్ కప్ బ్రాడ్ కాస్ట్ నెట్ వర్క్ అయిన స్టార్ స్పోర్ట్స్‌తో వైఆర్‌ఎఫ్ సంస్థ చేతులు కలిపింది. దీంతో కనువినీ ఎరుగని రీతిలో దీపావళికి రిలీజ్ కానున్న టైగర్ 3 చిత్రాన్ని ప్రమోట్ చేయనున్నారు. ఈ అసోసియేషన్ వల్ల ప్రస్తుతం జరుగుతున్న వరల్డ్ కప్ అంతా టైగర్ 3 మూవీ ప్రమోషన్స్ పరంగా మారు మోగించనుంది. క్రికెట్ వరల్డ్ కప్‌లో జరుగుతన్న మ్యాచ్‌లన్నింటిలో వైఆర్‌ఎఫ్ సంస్థ టైగర్ 3 చిత్రాన్ని ప్రమోట్ చేయనుందని ట్రేడ్ వర్గాలు పేర్కొన్నాయి. మరీ ముఖ్యంగా ఇండియా, పాకిస్థాన్ దేశాల మధ్య జరగబోతున్న మ్యాచ్‌లో టైగర్ 3 సినిమా గురించి ప్రమోట్ చేస్తారు. దీని కోసం బాలీవుడ్ స్టార్ సల్మాన్ ఖాన్ క్రికెట్ వరల్డ్ కప్ కో బ్రాండింగ్ ప్రోమోస్‌లో నటించటం విశేషం. ఈ ప్రోమోస్‌ను ఈ వన్డే క్రికెట్ వరల్డ్ కప్ కీలక మ్యాచుల్లో ప్రదర్శిస్తారు. ఇప్పటి వరకు ఇండియన్ ఫిల్మ్ మార్కెటింగ్‌లో ఇదే భారీ అసోసియేషన్ మార్కెటింగ్ స్ట్రాటజీ అని సన్నిహిత వర్గాలు పేర్కొంటున్నాయి. 2019లో జరిగిన వరల్డ్ కప్ మ్యాచ్‌లను 500 మిలియన్స్‌కు పైగా వీక్షించారు. మరి ముఖ్యంగా 2019లో జరిగిన ఇండియా పాకిస్థాన్ మ్యాచ్‌ను అయితే 200 మిలియన్స్‌కు పైగా చూశారు. మరి 2023లో ఈ సంఖ్య మరింత భారీగా పెరగనుంది. దీన్ని టైగర్ 3 టీమ్ క్యాష్ చేసుకోనుందని సన్నిహిత వర్గాలంటున్నాయి.



Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.